సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 27 నవంబర్ 2023 : పేజీలు 17

# వాకర్స్‌కు అన్ని సౌకర్యాలు కల్పించాం

## సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



సనత్ నగర్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ ప్రభుత్వం తర్వాత పార్క్ లను ఎంతో అభివృద్ధి చేశామని, వాకర్స్ కు అన్ని సౌకర్యాలు కల్పించామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఉదయం సనత్ నగర్ లోని కెఎల్‌న్ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్ లలో వాకర్స్ ను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ లలో పచ్చదనం పెంపొం దించి ఆహ్లాదకరమైన వాతావ రణం, సౌకర్యాలు కల్పించడం వంటి అభివృావిద్ధి పనులతో లపార్క్ లకు వచ్చే వారి సంఖ్య పెరిగిం దని చెప్పారు. కెఎల్‌న్ పార్క్ లో పాత్ వే ల నిర్మాణం, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 2లో

### స్కామ్‌లలో కాంగ్రెస్...

# అవినీతిలో బీఆర్ఎస్

## - బీజేపి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా

## ఆ పార్టీలను పారద్రోలి బీజేపి పార్టీని గెలిపించాలని పిలుపు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. గత 60 యేండ్లు పాలన సాగించిన కాంగ్రెస్ స్కాంలలో కూరుకపోవడం.. తొమ్మిది నర సంతవ్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అవినీతిలో ముందువరసలో ఉందని ఆ పార్టీలను ఇంటింకి పంపించి రాబోవు ఎన్నికల్లో బీజేపి పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్ష్యులు జేపి.నడ్డా ప్రజలకు పిలుపునిచ్చారు. ఎర్రగడ్డలో ఆదివారం ఏర్పాటు చేసిన మన్‌కీబాత్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మిగతా 2లో

### బిఆర్ఎస్ ద్వారానే

# సబ్బండ వర్గాల సంక్షేమం

## మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: బిఆర్ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమము అని అందుకే అన్ని వర్గాల మద్దతు పొందగలిగామని విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము బి ఆర్ ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన రోడ్డు షో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఆర్కే పురం డివిజన్లో దాదాపు 800 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందన్నారు. మిగతా 2లో

# దూకుడు పెంచిన కాంగ్రెస్

- గెలుపే లక్ష్యంగా సుడిగాలి పర్యటన
- ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకుంటున్న వైనం
- అంబర్‌పేట నియోజకవర్గంలో బలం పుంజుకుంటున్న కాంగ్రెస్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్‌: అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సింగిరెడ్డి రోహిణ్ రెడ్డి ఇంటింటి ప్రచరంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పర్యటనతో అంబర్‌పేట కాంగ్రెస్‌లో చలనం వచ్చింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పర్యటనతో కాంగ్రెస్ పార్టలో మరింత జోష్ పెరిగింది. రేవంత్ రెడ్డితో పాటు పార్టీ ముఖ్యనేతలు మరోసారి నియోజకవర్గంలో రోడ్ షో ప్రదర్శనలు నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలతో పాటు పార్టీ సీనియర్ నేతల మద్ధతుతో ప్రచారాన్ని ఉధృతం చేశారు. పార్టీ కురువృద్ధుడు మాజీ ఎంపీ వి.హన్మంతారావు సూచనలతో మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, దేవిరెడ్డి విజితారెడ్డి, నగేష్ గౌడ్‌లతో కలిసి డివిజన్ల వారిగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలో 2లక్షల 70వేల ఓటర్లు ఉండగా..అందులో బీసీల ఓట్లే మిగతా 2లో

# కాంగ్రెస్‌కు అన్ని వర్గాల మద్దతు

## మాదాపూర్,కొండాపూర్,మియాపూర్ డివిజన్‌లలో జగదీశ్వర్ గౌడ్ విస్తృత ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల కోసం ఆలోచించి 6 గ్యారంటీలను ముందుకు తెచ్చిందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఆదివారం కొండాపూర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ పార్క్, మాదాపూర్ డివిజన్ లోని కాకతీయ హిల్స్, మియాపూర్ డివిజన్ లోని మక్తామహబూబ్ పేట్ లో ఇంటింటి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి అన్ని సానుకూలతలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లకు ప్రజలలో ముఖ్యంగా మహిళలలో మంచి స్పందన లభిస్తుందన్నారు. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అని , ఇరవై ఏళ్ల తన రాజకీయ అనుభవంలో ఏ రోజు కూడా ఇతరులపైన విమర్శలు చేసి తాను ఎదగాలని అనుకోలేదని.. ఇవుడు తన పైన ఆరోపణలు చేస్తున్న వ్యక్తులను వారి విజ్ఞతకే వదిలేస్తున్నా అని పేర్కొన్నారు . ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, వారికి నేనెప్పుడు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.



## కూచిపూడి కళా వైభవం గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి రోజా

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డిసెంబర్ 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే మహా బృఎంద నాట్య కార్యక్రమం గోడ పత్రికను ఏపీ సాంస్కృఎతిక, పర్యాటక శాఖా మాత్యులు రోజా తన చేతుల మీదుగా ఆవిష్కరించారు .అనంతరం భారత్ ఆర్ట్స్ అకాడెమీ అధ్యక్షురాలు లయన్ లలితరావు, ఏ బి సి ఫౌండేషన్ అధ్యక్షుడు లయన్ కె వి రమణారావులు మాట్లాడుతూ కూచిపూడి కళా వైభవం పేరిట గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదుకై 7209 మంది కళాకారులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కనుక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాభిమానులు ,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

### ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు.ఆదివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, సీబీఆర్ ఎస్టేట్స్ , కెఎస్ఆర్ ఎన్క్లేవ్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి తో కలిసి గాంధీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృఎద్ధి, సంక్షేమం అనే నినాదంతో వేల కోట్లతో వ్యయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృఎద్ధి చేయడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తేనే అభివృఎద్ధి కొనసాగుతుందన్నారు. ఎంతో మందికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించి, గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలను ప్రలోభ పెట్టి, అమలు చేయలేని పథకాలను ప్రజల్లోకి తీసుకురావాలని చూస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ ముఖ్యమంత్రి కావాలంటే బిజెపిని గెలిపించండి : ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్ మేజర్ న్యూస్ : తెలంగాణ లో సామాజిక న్యాయం బిజేపి తోనే సాధ్యమౌతుందని ఉప్పల్ బిజేపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం ఉప్పల్ కొమ్మిరెడ్డి కృఎష్ణారెడ్డి గార్డెన్లో లో జరిగిన బిసిల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని ప్రభాకర్ మాట్లాడారు. ఈ కాంద్యక్రమానికి తూళ్ల వీరేందర్ గౌడ్ ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ బిసి సోదరులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ లో బహుజనుల ఆత్మగౌరవం నిలబడాలన్నా, ఒక బిసి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రాన్ని పాలించాలన్నా బిజేపిని గెలిపించాలని కోరారు. తెలంగాణ వచ్చిన తర్వాత మొదటి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తామని తెలంగాణ ప్రజలను కేసిఆర్ మోసం చేశాడని అన్నారు. ఎన్ని సంవత్సరాలైనా బిఆర్ఎస్ లో ఒక బిసి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వుందా? అని ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన తర్వాత బాగుపడింది ఒక్క కేసిఆర్ కుటుంబమే అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సకలజనుల సర్వే చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా ఆయా కులాలకు



వెయ్యి కోట్లు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పి వంద కోట్లు కూడా ఖర్చుపెట్టలేదన్నారు. కేసిఆర్ తర్వాత కేటిఆర్ సిఎం అవుతాడే గాని, ఏ బిసి నాయకుడు బిఆర్ఎస్ లో ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ యాభై సంవత్సరాలు పాలించి ఒక్కసారి కూడా బిసిని ముఖ్యమంత్రి చేయలేదన్నారు. ఇప్పుడు కూడా ఆ రెడ్డి, ఈ రెడ్డి నేనే ముఖ్యమంత్రి అంటున్నారు. కానీ బిజేపి మాత్రమే తెలంగాణ లో ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిందని ప్రభాకర్ అన్నారు. బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ మొత్తం తిరుగుతూ బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని చెబుతున్నారు. సాక్షాత్తు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ లో బిసి ముఖ్యమంత్రి ని చేస్తామని తిరుగుతున్నారు. దేశ హోం మంత్రి అమిత్‌షా తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేస్తామని ప్రచారం సాగిస్తున్నారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యానాథ్ కూడా తెలంగాణ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. దేశంలో ఒక బిసి ప్రధానమంత్రి పరిపాలన సాగిస్తున్నాడు. తెలంగాణ లో కూడా సామాజిక న్యాయం జరగాలంటే బిసి. ముఖ్యమంత్రి కావాలని ప్రభాకర్ చెప్పారు.

## వాకర్స్‌కు అన్ని సౌకర్యాలు కల్పించాం



**మొదటి పేజి తరువాయి :** అదేవిధంగా యోగా సాధకుల కోసం షెడ్డును కూడా నిర్మించామని వివరించారు. సనత్ నగర్ డివిజన్ లో కూడా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించామని అన్నారు. పెరిగిన ట్రాఫిక్ రద్దీ ని దృఎష్టిలో ఉంచుకొని ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ, ఇండస్ట్రియల్ పార్క్ నుండి బాలానగర్ చౌరస్తా వరకు అండర్ పాస్ నిర్మాణం కోసం100 కోట్ల రూపాయలు మంజూరైనాయని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని వివరించారు. మంత్రి వెంట సనత్ నగర్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి, పార్క్ అధ్యక్షులు రమేష్ గౌడ్, రవీందర్ గౌడ్, ఖలీల్, శ్రీనివాస్, సురేష్ గౌడ్, యోగా గురువు కృఎష్ణ, శేషగిరి, లలితా చౌహాన్, సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్

**మొదటి పేజి తరువాయి :** 60శాతం. రెడ్డి సామాజిక వర్గం ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా వ్యవహరిస్తోంది. అలాగే మైనార్టీ ఓటర్లు కూడా కాంగ్రెస్‌కు మద్ధతు తెలుపుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంకుపై కన్నేసిన కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగా ప్రచారాన్ని నిర్వహిస్తూ.. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని 6 గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. కేంద్రప్రభుత్వంలోని బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వంలోని బీఆర్ఎస్ విధానాలను ఎండగట్టుతూ రోహిణ్ రెడ్డి తనదైన శైలితో ముందుకు వెళ్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని, అంబర్‌పేటలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రోహిణ్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### బిఆర్ఎస్ ద్వారానే

# సబ్బండ వర్గాల సంక్షేమం

**మొదటి పేజి తరువాయి :** రాబోయే రోజుల్లో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాలలో గుబులు మొదలైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృఎద్ధి పథంలో నడిపించిన బిఆర్ఎస్ పార్టీని మరొకసారి ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, కొంద్ర శ్రీనివాస్, గొడుగు శ్రీనివాస్, లింగస్వామి గౌడ్,సాజీద్, నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, వెంకటేష్ గౌడ్ ,పెంబర్తి శ్రీనివాస్, వాజిద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## స్కామ్‌లలో కాంగ్రెస్... అవినీతిలో బీఆర్ఎస్

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భముగా ప్రజలను ఉద్దేశించి నడ్డా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 600 మందిని పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఒక ద్రోహిగా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అనంతరం కేసీఆర్ ఉద్యమాన్ని వాడుకొని తమ కుటుంబ సభ్యులకు ఉపాది కల్పించడం తప్ప తెలంగాణ ప్రజలకు న్యాయమైన పాలన అందించార అని దుయ్యబట్టారు. కాళేశ్వరం లాంటి అనేక ప్రాజెక్టలలో కమీషన్ల రూపంలో వెయిల కోట్ల రూపాయలు దండుకోవడం ప్రజలను మోసం చేయడమే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని గ్రహించి ఇతర పార్టీలతో రహస్య ఒప్పందాలను జరుగుతున్నాయని అరోపించారు. అవినీతికి మాత్రమే పెద్ద పీట వేస్తున్న ఇలాంటి పార్టీలను ఇంటికి పంపించి అవినీతి రహిత పాలన అందిస్తున్న మోదీ నాయకత్వాన్ని భలపర్తు కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపి పార్టీ అభ్యర్ధులను గెలిపించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. బీజేపి అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి నాలుగు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు నిస్వార్ధంగా కులమతాలకతీతంగా అందరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. లంకాల దీపక్ రెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉజ్జేన్ పార్లమెంట్ సభ్యులు అనిల్ ఫిరోజ్యా, బీజేపి పార్టీ ఏపీ ఉపాధ్యక్ష్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష్యులు గౌతం రావు, నేతలు కీర్తి రెడ్డి, కుంబాల గంగరాజు, కిలారి మనోహర్, ప్రేంకుమార్, రజేష్ , సతీష్ , కొత్త వెంకటేష్ , కనకరాజు, చంద్రమోహన్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యంతో ఆప్ దేశంలో వేగంగా విస్తరిస్తుంది

## - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దేశంలో అవినీతి, మతతత్వం, బంధుప్రీతి, వివక్ష లేని పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటేనని, అందుకే అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ నిజాయితీ మరియు చిత్తశుద్ధిపై దేశ ప్రజలు అపారమైన నమ్మకం మరియు విశ్వాసం తో ఆదరిస్తున్నారని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ 11 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్, లిబర్టీ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆప్ జండాను డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన లక్ష్యంతో ముందుకెళ్తున్న ఆప్ దేశంలో వేగంగా విస్తరిస్తుందని తెలిపారు. 2012వ సంవత్సరంలో ఇదే రోజున దేశంలోని సామాన్యుడు లేచి నిలబడి తన సొంత పార్టీ 'ఆమ్ ఆద్మీ పార్టీ'ని స్థాపించాడని, నాటి నుంచి నేటి వరకు ఈ 11 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నో కష్టాలు కూడా వచ్చినా ఆప్ స్ఫూర్తి, అభిరుచి ఏమాత్రం తగ్గలేదన్నారు. దేశ పౌరుల ప్రేమతో అధిగమించి జాతీయ పార్టీగా అవతరించిందని అన్నారు. 1949లో ఈ రోజున భారత రాజ్యాంగం ఆమోదించబడినందున ఆప్ ను ఈ రోజున స్థాపించాలని అరవింద్ కేజ్రీవాల్ ఎంచుకొని ముందుకు సాగుతున్నాడని గుర్తు చేసారు. బీజేపీ ప్రజాస్వామ్య వ్యతరేక విధానాలు, విభజన రాజకీయాల వల్ల నేడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మతతత్వాన్ని పెంచి పోషిచడం వల్లే ఉగ్రవాదం పెరుగుతుందని, ఇందుకు ముంబై ఉగ్ర దాడులే ఉదాహరణ అని, మతతత్వాన్ని అణిచివేస్తే ఉగ్రవాదం వేర్లు తెగుతాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో లౌకిక, ప్రజాస్వామ్య రాజకీయ పార్టీలకు ఓటు వేసి గెలిపించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ కోర్ కమిటీ సభ్యులు మొహమ్మద్ మజీద్, సోలొమన్ రాజు, డాక్టర్ అన్సారీ, అధికార ప్రతినిధి వినయ్ రెడ్డి, జావీద్ షరీఫ్, ఫణి భూషణ్, పరీక్షను రాజ్, నేతలు మోమిన్, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనపైనే ఉంది



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ సింగారకుంట (వెంకటేశ్వర నగర్ డివిజన్) లో ఖైరతాబాద్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ పబ్లిక్ మీటింగ్ లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీతా డిస్సోజ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులు సోదర సోదరీమణులు పాల్గొని ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి గారికి మద్దతు తెలిపారు ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే సోనియా గాంధీ హామీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కర్ణాటకలో ఇచ్చిన హామీలను 15 రోజుల్లో నెరవేర్చామని, తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇక్కడ ఇచ్చినటువంటి ఆరు హామీలను అమలు పరుస్తామని, ఇక్కడ కెసిఆర్ గారి అవినీతి పాలన కొనసాగుతున్నదని దాన్ని అంతం చేయాలని, రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాదులోని అన్ని జాగాలని అమ్మి సొమ్ము చేసుకున్నదని కాళేశ్వరం ప్రాజెక్టుపై కోట్లాది రూపాయలు అవినీతి పాల్పడిందని మిషన్ భగీరథ కమిషన్ భగీరథ గా మారిందని అలాంటి పార్టీకి బుద్ధి చెప్పి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను పూర్తిగా మర్చిపోయిందని పెద్ద పెద్ద వ్యాపారులకే లాభం చేకూరేలా చేస్తుందని అలాంటి బీజేపీకి ఇలాంటి బిఆర్ఎస్ కి ఓటు వేయకుండా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి కి చేతి గుర్తు పైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి విజయా రెడ్డిని అసెంబ్లీకి పంపాలని వక్తలు ఓటర్లను అభ్యర్థించారు కార్యక్రమం డివిజన్ల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాజ్ కృష్ణలో రాహుల్ గాంధీని కలిసిన ఆళ్ల రామకృష్ణ



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు ఆదివారం హైదరాబాద్ బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ కృష్ణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని తొలగించబడిన 26 బీసీ కులాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ కలిశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం చేసిన ఎన్నికల ప్రచారాన్ని అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భారతదేశంలో కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా ఆళ్ల రామకృష్ణ తనను తాను పరిచయం చేసుకున్నారు. 1414/2021 మరియు కుల గణన సమస్యపై ఇటీవలి పరిణామాలను వివరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కుల గణన అంశాన్ని చేర్చినందుకు రాహుల్‌జీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 26 బీసీ తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని అభ్యర్థించారు. అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్ కూడా రాహుల్‌జీని కలుసుకున్నారు. అఖిల భారత స్థాయిలో విద్యార్థుల సమస్యలపై వివరణాత్మక సమాచారాన్ని అందించారు. దీక్ష చేసిన ఆళ్ల రామకృష్ణను రాహుల్ అభినందించారు. కుల గణన విషయంలో ఏదైనా సమాచారం కావలసి ఉంటే రామకృష్ణ నుంచి సేకరిస్తామని రాహుల్ జీ తెలిపారని అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం కుషాయిగూడలో రజక సంఘంతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసి మాజీ ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ తో కలిసి సమావేశమయ్యారు. అనంతరం తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా నాయకులుగా పేరు తెచ్చుకున్నవారు ఎప్పటికీ వారి గుండెల్లో నిలిచే ఉంటారని, ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోసమే తపిస్తూ ఉండే నాయకులు ప్రస్తుత కాలంలో అరుదుగా కనిపిస్తూ ఉంటారని, ఈ కోవకి చెందిన నాయకుడే బండారి లక్ష్మారెడ్డి అని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ, ఎప్పటికప్పుడు వారి బాగోగులు చూసుకుంటూ పలు సేవా కార్యక్రమాలతో సాగిపోతున్న అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి నియోజకవర్గంలోని అన్ని వర్గాలనుండి సంపూర్ణ మద్దతు, ప్రజల ఆదరణ లభిస్తోందని తెలిపారు. అనంతరం లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ కులవృత్తుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రజకులకు భరోసా లభించిందని, దోభీఘాట్లకు అందిస్తున్న 250 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ద్వారా ఇప్పటికే లక్షలమంది రజకవృత్తిదారులు లబ్ధి పొందతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో లాండ్రీ కాంట్రాక్టును పూర్తిగా రజకులకే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని రజక సంఘం నేతలు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చల్ల వెంకటేష్, చల్ల వీరేశం, యూత్ ప్రెసిడెంట్ వీరేందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ మేజర్ న్యూస్ :

టికేఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్.వీజేఈక్యార్లిన్ కు అరుదైన అవకాశం లభించింది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు మేధావులు పాల్గొనే ఐఈఈఈ గ్రీన్ టేక్ సింపోసియంకు అతిధి గా ఆహ్వానం అందింది. ఈ సింపోసియం లో సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ మరియు స్లమ్స్ అనే అంశం పై మాట్లాడనున్నారు. 2023 డిసెంబర్ 7,8 తేదీలలో దుబాయ్ ఫెస్టివల్ సిటి లో ఐఈఈఈ యూనివెర్సిటీ ఆఫ్ దుబాయ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా డాక్టర్.వీజేఈక్యార్లిన్ మాట్లాడుతూ డిసెంబర్ 5 నుంచి 12 వరకు దుబాయ్ లో జరిగే పలు చర్చల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మెరకు ఆహ్వానాన్ని యూనివెర్సిటీ ఆఫ్ దుబాయ్ ప్రెసిడెంట్ డా. ఈసభస్థికి నుంచి మెయిల్ ద్వారా అందుకున్నారు.

**Format C-1**

(for candidate to publish in Newspapers, TV)

**Declaration about criminal cases**

*(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)*

Name and address of candidate: **SAMA RANGA REDDY, H.No.4-13-262/263, Huda Sai nagar, Vanasthalipuram, R R Distict. 500070.**
Name of political party: **BHARATIYA JANATHA PARTY**
*(Independent candidates should write "Independent" here)*
Name of Election: **GENERAL ELECTION 2023**
*Name of Constituency: **049- LAL BHAHADUR NAGAR**

I **SAMA RANGA REDDY** (name of candidate), a candidate for theabovementioned election, declare for public information the following details about my

**criminal antecedents:**

| Sl. No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section (s) of Acts concerned and brief description of offence (s) | Name of Court & Date(s) of order (s) | Description of Offence (s) & punishment imposed |
| 1 | XIV AMM Hayathgnagar | CR. NO. 1176/2016 P.S. Hayathnagar | 324 I.P.C, Grevious Hurt | Nil | Nil |
| 2 | II AMM cum Juvenil Court, L.B.Nagar | CR.NO. 1464/2022 P.S. LB Nagar | 355,324,342,504, 506 I.P.C, Grevious Hurt | Nil | Nil |
| 3 | II AMM cum Juvenil Court, L.B.Nagar | CR.NO. 1476/2019 P.S. LB Nagar | 506 I.P.C, Criminal Intimidation | Nil | Nil |
| 4 | XV AMM Ibrahimpatnam | CR.NO. 496/2018 P.S.Ibrahimpatnam | 188 I.P.C, Disobedience to an order lawfully promulgated by a public servant | Nil | Nil |
| 5 | XII ACMM, Hyderabad | CR.NO. 267/2018 P.S. Nampalli | 419, 420, 465, 468, 471r/w120B I.P.C, Cheating, forgery | Nil | Nil |
| 6 | III ACMM, Hyderabad | CR.NO. 655/2022 P.S. Banjara Hills | 147,148,149,332, 341,353,509 I.P.C, Unlawful Assembly | Nil | Nil |
| 7 | XXIV MM Hayathnagar | CR.NO. 734/2019 P.S. Hayathnagar | 447,427 r/w 34 I.P.C Trespass | Nil | Nil |
| 8 | Additional Junior civil Judge, Jaggaiahpet | C.C No 678/2023 | 138,142/NI Act Negotiable Instruments Act | Nil | Nil |
| 9 | VII MM Court Hayathnagar | CR.NO. 599/2023 P.S Vanasthalipuram | 120-B,406,420 I.P.C Punishment of criminal Conspiracy | Nil | Nil |
| 10 | I AC MM Nampalli, Hyderabad. | CR.NO. 289/2021 P.S. Saifabad | 143,147,152,188,341,447, 269,R/W 149 I.P.C 3 of epidemic diseases Act. 51(1)(B) of disaster management Act.Unlawful assembly | Nil | Nil |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs,mention the election concerned in place of name of constituency.

*Note: (i) Details should be given separately for each case in separate rows.*
*(ii) The matter in newspapers should be in font size of at least 12.*

## రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్‌తో కలిసి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించచన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్



హైదరాబాద్, మేజర్ న్యూస్: రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్, బాలా నగర్ వారితో కలసి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట ప్రత్యేక ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు డా. భార్గవ, ఆప్టోమెట్రిస్టు తస్నీమ్ ల ఆధ్వర్యంలో ఎత్తు, బరువు లతో పాటూ బిపి, షుగర్, పల్స్ రేట్, పలు ప్రాథమిక రక్త పరీక్షలు, ఈ సి జి లాంటి గుండెకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలతో పాటూ కంటి పరీక్షలు కూడా ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్య నిపుణులు డా. భార్గవ మాట్లాడుతూ నిరంతరం కాలుష్యంతో కూడిన వాతావరణంలో పని చేసే వారు నియమిత కాలంలో ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగినా ఆరోగ్య సమస్య తలెత్తినా స్వీయ వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని తెలిపారు. నిరంతర వ్యాయామం, సరైన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంభించడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్దులు రానున్న చలికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకొని సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకూ నిర్వహించడిన ఈ హెల్త్ క్యాంప్ లో షుమారు 300 మందికి పైగా ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు డా. భార్గవ మరియు ఆప్రోమెట్రిస్టు తస్నీమ్ లతో పాటూ నర్సింగ్ సిబ్బంది తాతాజీ, దుర్గ, సైదా బి, గోపి, అలి లతో పాటూ క్యాంపు కోఆర్డినేటర్ పెంచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్‌దే అధికారం

### -మరోసారి ఆశీర్వదించండి -ఎమ్మెల్యే మాధవరం

### కృష్ణారావుకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్ అభిమాన సంఘం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని వైయస్సార్ అభిమాన సంఘంవారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతు తెలుపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని వైయస్సార్ అభిమాన సంఘానికి చెందిన నాయకులుఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంనికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాలలో ప్రాంతాలకు అతీతంగా కులాలకు అతీతంగా అందరిని సమానంగా చూసి తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు. అన్ని వర్గాల వారిని తమ ప్రాంతం వారిగా గౌరవించారని వారు అన్నారు. అదేవిధంగా కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతంలలో ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అండదండగా ఉండే నాయకుడు అని తెలిపారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన మాధవరం కృష్ణారావు స్థానికంగా ఉండి అందరికీ అందుబాటులో ఉండే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మాధవరం కృష్ణారావుకి సంపూర్ణ మద్దతు తెలువుతు తెలువుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కటిక శ్రీనివాస్ రెడ్డి, ఇ.వి జగదీశ్వర్, బాబు రెడ్డి, ఆర్.కే , కరుణాకర్ రెడ్డి, బీరం జై చంద్రారెడ్డి, కరుణ, కంభం భాస్కర్ రెడ్డి, ముద్దునూరి నాగరాజు, హాస్టల్స్ శ్రీనివాస్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, లోమడ రమేష్ రెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని అంతం చేయాలి

### -బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు ఒకటే -ఎమ్మెల్యేగా రవికుమార్ యాదవ్‌ను భారీ మెజారితో గెలిపించాలి.. మాజీ ఎమ్మెల్యే మారబోయిన బిక్షపతి యాదవ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిఆర్ఎస్ కు ఓటు వేసినట్టేనని శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ లో బిజెపి సీనియర్ నాయకులు వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యకర్తల ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అవినీతి తారా స్థాయికి చేరిందన్నారు. కుటుంబ పాలన పోవాలంటే.. బీజేపీకి మద్దతు ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. 2014 లో డబుల్ బెడ్రూమ్ లు అందజేస్తామని చెప్పి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. పేదవారి సమస్యలను ఇక్కడి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ మేనిఫెస్టో వచ్చాక ఈ సారి బీజేపీ అభ్యర్థులని గెలిపిస్తామనే నమ్మకం ప్రజల్లో కల్గిందన్నారు. 10ఏళ్ల పాలనలో నిరుద్యోగ సమస్యలు పట్టించుకోలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం గల్లీ నుంచి ఢిల్లీ వరకు జెండా ఎగరేస్తుందన్నారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రవికుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశని ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలబెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ బిజెపి అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్ని కాలనీలు బస్తీలకు మౌలిక వసతులు కల్పించిన ఘనత తనదేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిలబడే పార్టీ బిజెపి పార్టీ, వాగ్దానాలు చేసి ప్రజలను నట్టెట ముంచే పార్టీలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలని మండిపడ్డారు. ప్రజలందరూ పార్టీ అభ్యర్థిని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వివిధ పార్టీల నాయకులు బిక్షపతి యాదవ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శిగా రాజేంద ప్రసాదు నియామకం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: అంతర్జాతీయ సాహిత్య ,సాంస్కృతిక ,సామాజికసేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలోతాడేపల్లిగూడెంలో డిసెంబర్ 16,17 తేదీలలో 24 గంటలపాటు నిరవధికంగా నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహిత్య - కళాఉత్సవాల ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ కు చెందిన తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గరిమెళ్ళ రాజేంద్రప్రసాద్ నియమితుల య్యారు. ఈ మేరకు ప్రోగ్రాం కన్వీనర్ కొల్లి రమావతి గారి నుండి నియమకపత్రం అందినట్టు గరిమెళ్ళ తెలిపారు. శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో కొల్లి రమావతి గారి నిర్వహణలో తాడెపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాలునందు 24 గంటల పాటు నాన్ స్టాప్ గా ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రపంచ కవితోత్సవం ,సాహిత్య సదస్సులు, కళాప్రదర్శనలు ,మిమిక్రీ ,జానపదం ,మ్యాజిక్ ,నాటకం ,సకలకళా ప్రదర్శనలతో 24 గంటల పాటు వరల్డ్ రికార్డులు సాధించనున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి మెమెంటో , శాలువా ,వరల్డ్ రికార్డ్స్ ప్రశంశాపత్రం ,పూలదండతో సత్కరించనున్నామన్నారు .ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేదని తెలిపారు . ఉచిత అల్పాహారం ,భోజన సదుపాయం కల్పించ బడునన్నారు. వివరాలకు 9705793187 నెంబర్ కు సంప్రదించవచ్చునని తెలిపారు .

## బిఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

### -మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు

### -బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, బిఆర్ఎస్ పార్టీ గెలువుకు సైనికుల పనిచేయాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ బీజేవైఎం కోశాధికారి మధు సుధన్ గౌడ్ ఆర్.ఎస్.ఎస్ నాయకులు క బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు సంజీవ రెడ్డి , గొట్టిముక్కుల పెద్ద భాస్కరరావు, నాయి నేని చంద్రకాంత్ రావుతో కలిసి రంగారావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సూరజ్ , పర్ణిత్ రెడ్డి, కృష్ణ రెడ్డి , నాని ప్రసాద్, హర్షిత్ , నితీస్, శివ, సాయి, వెంకటేష్,లోకేష్, సాయి కిరణ్, శశంక, సంజయ్, అప్ప రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ రావు,అరుణ్ గౌడ్ రంజిత్, కిరణ్ గౌడ్,కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తోనే తెలంగాణ సుభిక్షం మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని మాజీ కార్పొరేటర్ మాధవరావు రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వీధిలో మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొని కాలనీ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ఓట్లు గురించి ప్రతి ఓటరును కలిసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ నెల 30వ తారీకు కారు గుర్తుకు ఓటు వేసి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కార్తీక్ రావు, కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాసరావు, నరసింహారావు ,రిత్విక్ రెడ్డి , నందు తదితరులు

## చంపాపేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ వినూత్న ప్రచారం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్ కి గౌడ్ ను గెలి పించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి లతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీ,మాధవనగర్ కాలనీ,దుర్గానగర్ కాలనీ,శ్రీనిధి కాలనీ,హనుమాన్ నగర్ కాలనీలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారులకు వచ్చిన వెంటనే పేదల సంక్షేపానికి అందించే పథకాల గురించి చెబుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్ గుప్తా ,చీర ప్రదీప్ ,గోపి ,శ్రీకాంత్ గౌడ్ ,లక్ష్మణ్ యాదవ్ ,హనుమంతరెడ్డి ,జంగయ్య గౌడ్ ,జిట్టా సురేందర్ రెడ్డి ,తొకటి కిరణ్ ,కారకొండ శివ ,నారాయణ ,నవీన్ రాజ్ ,రాము యాదవ్ మహిళా అధ్యక్షురాలు సుజాత ,సరిత,భాగ్యలక్ష్మి, అలివేలు, అనిత,బేబీ,మొదలగువారు పాల్గోనారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో జోరు పెంచిన కారు

**- వరుస పాదయాత్రలతో నిత్యం ప్రజల్లో అభ్యర్థి బండారి, పెరుగుతున్న ప్రజాదరణ**



ఉప్పల్ మేజర్ న్యూస్ :ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ లో అభివృద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు ఉప్పల్ డివిజన్ శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్స్ మరియు ఇంద్రనగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించారు.ఆదివారం నాడు ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ లో అభివృఎద్ధి చేసి చూపిస్తా, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా అంటు ఉప్పల్ డివిజన్ శ్రీనివాస హైట్స్ అపార్ట్మెంట్స్ మరియు ఇంద్రనగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ మహిళలు విజయ తిలకం దిద్ది, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపైనే ప్రజలకు నమ్మకం ఉందని, నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్ళినా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఎంతో అభివృఎద్ధి చెందిందని, గడిచిన 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎంత అభివృఎద్ధి చెందిందో మీ కళ్ళముందే కనిపిస్తుందని, అభివృఎద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని అన్నారు. వచ్చే జనవరి నుంచి పేదలకు సొంతింటి కల సహకారం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృఎషి చేస్తుందని, మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద ప్రతినెలా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం తో పాటు ఐదు లక్షల రూపాయల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు కింద 15 లక్షల రూపాయల వరకు ఆరోగ్య రక్ష అందించనున్నట్టు తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నా దృఎష్టికి వచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పరిష్కార దిశగా పని చేస్తానంటూ, కారు గుర్తుకు ఓటేసి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నన్ను ఆశీర్వదించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరిటి కాయల భాస్కర్ డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, బాల కృఎష్ణ సుక్క కిరణ్,నిరంజన్ చారి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-పదేండ్ల అహంకారం పోవాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి.. హర్షలత**

**-ఆర్కేపురంలో లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న హర్షలత, ఉపేందర్ రెడ్డి, అంజని రెడ్డి తదితరులు**



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: పదేండ్ల ఆహంకారం పోవాలంటే పదేండ్ల అవినీతిని తరమాలంటే మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని ఆర్కేపురం డివిజన్ సీనియర్ మహిళ నాయకురాలు తమలపాకుల హర్షలత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన చిలుక ఉపేందర్ రెడ్డి ఉన్నారు. ఆదివారం ఆర్ కేపురం డివిజన్ పరిధిలో వాసవి కాలనీ, మార్గదర్శి కాలనీ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి మద్దతుగా కేఎల్ఆర్ కోడలు అంజనీరెడ్డి తో కలసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కు ఓటేస్తే కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడుతుంది. నీళ్లు, నిధులు, నియమకాలన్నీ కల్వకుంట్ల కుటుంబ సమేతంగా పంచుకుంటున్నారని అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తానన్న సీఎం కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాది దొరుకుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలందరికీ సంపద సమానంగా పంచుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న పలు నిర్ణయాలతోనే హైదరాబాద్ ఎంతో అభివృఎద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృఎద్ధి సాధ్యమని అన్నారు. పేద ప్రజల సంక్షేమ కోరే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్ కేపురం డివిజన్ అధ్యక్షులు వున్న గణేష్, శకుంతల. శిరీష చౌదరి, నిర్మలా రెడ్డి, సోనీ, ధనలక్ష్మి, శ్రీవల్లి, సునితరెడ్డి బాలమణి. నాగ వలి తదితరులు పాల్గొన్నారు.

# చల్లమల్ల కృష్ణారెడ్డి భూలీలలపై సిబిఐతో విచారణ జరిపించాలి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ :మునుగోడు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లమల్ల కృఎష్ణారెడ్డి చేస్తున్న భూలీలలు ,మారణ హోమం పై ప్రభుత్వం సిబిఐతో విచారణ జరిపించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితులు కొరకొప్పుల శ్రీకృఎష్ణ గౌడ్ ,తల్లి భూలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారి కుటుంబ సభ్యులు కొక్కొండ పద్మ, పి .రజినితో కలిసి మాట్లాడారు. తమ తాతగారైన మూల స్వామికి ఇబ్రహీంపట్నం జిల్లా ,అబ్దుల్లాపూర్మెట్ మండలం ,తారామతి గ్రామంలో 200 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు .103 నుంచి 116 ,134 నుంచి 140 ,155 ,156 ,157 ,242 నుంచి 245 సర్వే నెంబర్లలో నీ ఈ భూమికి, తన కుమారుడు మూల అంజయ్య, కూతురు కొరకొప్పుల భూలక్ష్మిలను తదనంతరం గార్డియన్లుగా వీలునామా రాశాడు అని తెలిపారు. ఆనాడు తారామత్పేపెట్ గ్రామానికి సర్పంచిగా ఉన్న మూలచంద్రయ్య మాభూమి పై కన్నేసి 1980లో మూలస్వామిని హతమార్చి అంజయ్య ను భూ లక్ష్మీ లను భూమి పైకి రాకుండా బెదిరింపులకు గురి చేసాడని అన్నారు . మూల చంద్రయ్య మరణాంతరం అతని కుమారుడు ప్రస్తుతం ఆ గ్రామానికి సర్పంచిగా ఉన్న మూల మహేష్ , బీజేపీ పార్టీ నేత ప్రస్తుత మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి చల్లమల్ల కృఎష్ణారెడ్డి తో కలిసి 2005లో కొరకొప్పుల భూలక్ష్మి చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ సృఎష్టించి యావదాస్తి తమ పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్



చేయించుకున్నారని ఈ సమయంలో మూల అంజయ్య కుమారుడైన మూల శివను కూడా 2019లో హతమార్చారని అన్నారు. ఈ విషయాలను తెలుసుకున్న తాము హైకోర్టును ఆశ్రయించగా 2023 మార్చి 28న వీటన్నిటి పై సమగ్ర విచారణ జరపాలని సిబిఐ కు ఆర్డర్ వేసిందని అన్నారు .కానీ వీరు ఇరువురు ఈ ఆర్డర్ ను అమలు కాకుండా అధికారులనుఅడ్డుకొని తమను వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు .కనుక ప్రభుత్వ పెద్దలు ,అధికారులు కల్పించుకొని మాభూమి మాకు ఇప్పించడంతోపాటు ఈ వరుస డెత్ మిస్టరీలను సిబిఐతో విచారణ జరిపించి వెలికి తీసి ,మాకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.

# అజహరుద్దీన్ గెలిస్తేనే జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి

**-ప్రచారంలో యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, రామ్ లక్ష్మణ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం పేదప్రలందరికి అమలు చేస్తామని. భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ ని జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గా గెలిపించాలని యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, రామ్ లక్ష్మణ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృఎష్ణ నగర్ లో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. విద్యార్థులకు ప్రోత్సాహం ఇచ్చేనందుకు యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కల్పిస్తామని తెలిపారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధి చేసిన అరెకపూడి గాంధీని గెలిపించుకుందాం : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, సాయి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలువు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ గారిని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు గారు విజ్ఞప్తి చేశారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు అరెకపూడి గాంధీ అని అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 100 కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగు నీటి సౌకర్యం, డ్రైనేజీలు, వరద నీటి కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతులను కల్పించారని తద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. అభివృఎద్ధికి పాటుపడే గాంధీ గారికే మరోమారు ఓటు వేసి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెయింటర్స్ అసోసియేషన్ సమావేశంలో పాల్గొన్న రాగిడి



ఉప్పల్ మేజర్ న్యూస్ :ఉప్పల్ డివిజన్ పెయింటర్స్ అసోసియేషన్ మండే మార్కెట్ ఉప్పల్ వద్ద పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డేవిడ్ ప్రధాన కార్యదర్శి మైకిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.పెయింటర్స్ అసోసియేషన్ వారు వారి ప్రధాన సమస్య వారి వృఎత్తి రీత్యా ప్రమాదం జరిగినప్పుడు వచ్చే బీమా, ప్రతి ఒక్క పెయింటర్ కి రేషన్ కార్డు ఇప్పించాలని వారు రాగిడి లక్ష్మారెడ్డి దృఎష్టికి తీసుకురావడం జరిగింది. వారి యొక్క సమస్యలు విన్న రాగిడి లక్ష్మారెడ్డి త్వరితగతిన ఎలక్షన్ల అనంతరం ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇప్పించే బాధ్యత తమది అని తెలియజేయడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం పెయింటర్ సమస్యలపై ప్రత్యేక దృఎష్టిని సారించి వారి వృఎత్తిరీత్యా ఏదైనా ప్రమాదం కలిగితే ఐదు లక్షల నుండి 15 లక్షల వరకు బీమా పథకాన్ని అమలు చేస్తుందని, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు అవలంబిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని కావున నవంబర్ 30వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క పెయింటర్ కుటుంబ సభ్యులు కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోపెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్: కమలా నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం కేరళ సాంప్రదాయ పద్దతిలో మలయాళీలు అమ్మవారికి పొంగాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తిక పౌర్ణమి ముందురోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు ఏ ఎస్ ఆర్ నాయర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మలయాళీలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, రాజు, రాజన్, బాల మురగన్,రాజేష్, కాలని వాసులు, మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యం

- కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం
- ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌ను 25 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలి
- శేరిలింగంపల్లి రోడ్ షోలో రేవంత్ రెడ్డి



ఒక్కసారి అవకాశం ఇవ్వమని ప్రజలకు విన్నవించుకున్నారు. ఈ పదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజు సచివాలయానికి రాలేదని, పాలనను ఇంటి నుంచే కొనసాగించారని విమర్శించారు.తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరతామన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా పరీక్షలు నిర్వహించి వాటిలో ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. తద్వారా నియామకాల్లో అవకతవకలు జరిగి నిరుద్యోగుల జీవితాలతో ఈ ప్రభుత్వం చలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిన నిరుద్యోగులకు





ఇవ్వాలని పిలువునిచ్చారు. జగదీశ్వర్ గౌడ్ కుటుంబం ముందు నుంచి రాజకీయాలలో ఉన్నారని తన చిన్నాన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు పిసిసి ఛైర్మన్ గా పని చేసారని,కేంద్ర మంత్రిగా పని చేసారని రేవంత్ రెడ్డి తెలిపారు. మూడోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంతడ్డి ఆరోపించారు. తండ్రిని నమ్మడం లేదని కొడుకును పంపిస్తుండన్న ఆయన... బాప్ ఏక్ నంబర్.. బేటా దస్ నంబర్ అని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి లాగే ఆయన కొడుకు మోసం చేస్తాడే తప్ప ప్రజల గురించి ఆలోచించడని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్కు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసారి ప్రజలు కాంగ్రెస్కు అధికారం ఇవ్వాలని డిసైడ్ అయ్యారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని చిత్తు చిత్తుగా ఓడించాలని పిలువునిచ్చారు.ప్రజల సమస్యలను గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తీసుకెళ్లి తన గళాన్ని వినిపించిన రేవంత్ రెడ్డిని నమ్మండి అంటూ ప్రజలను కోరారు. కాంగ్రెస్కు ఉద్యోగాలు రాలేదు కానీ.. కేసీఆర్ కుటుంబంలో అందరికీ ఉద్యోగాలొచ్చాయని విమర్శించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న 30లక్షల మంది నిరుద్యోగుల సమస్యలను పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఘాటుగా స్పందించారు. తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో వేల ఎకరాల భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని ఓడించడం కోసం మీరందరూ నడుబిగించాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానన్నారు.. మీకు ఎవరికైనా వచ్చాయా అని ప్రజలను అడిగారు రేవంత్ రెడ్డి. మీకు ఎవరికీ ఇళ్లు కట్టివ్వని కేసీఆర్కు నేను డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తానని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంచి సంక్షేమంతో పాటూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు, వృాఎద్దులు, వికలాంగులకు అండగా ఉంటామన్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ శేరి లింగంపల్లి నియోజకవర్గ ప్రజలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ళను కోరారు.

# అధికారం ముసుగులో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన కెసిఆర్‌ను ఓటుతో కొట్టాలి

- ఎమ్మెల్యే లాండ్ మాఫియాను బుల్‌డోజర్‌తో తొలగిస్తాం
- బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రిష్వత్ కోర్ సమితి
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన కేసీఆర్ కుటుంబం
- డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి
- ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :హైదరాబాద్ను భాగ్యనగరంగా మార్చడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా కర్మన్ఘాట్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ..నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో అధికారంలోకి వచ్చి కేసీఆర్ స్వరాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో అవినీతి, కుంభకోణాలు వెలుగు చూశాయన్నారు. మోదీ అధికారంలోకి రాగానే అవన్నీ రూపుమాపారన్నారు. తెలంగాణ కూడా డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చెందుతుందన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం పాలించి సర్వనాశనం చేసిందన్నారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ రిష్వత్ కోర్ సమితి అంటూ వ్యాఖ్యలు చేశారు. 2017 కంటే ముందు ఉత్త్రర్పదేశ్లో ఎలా ఉండేదో అందరికీ తెలుసని.. డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చాక ఒక్క రోజు కూడా అల్లర్లు జరిగిన సందర్భం లేదన్నారు. పేపర్ లీకేజీలతో కేసీఆర్ కుటుంబం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిరదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రహస్య మిత్రులు అని,వీరికి మధ్యలో ఎంఐఎం ఉందని అన్నారు. తెలంగాణలో బీజేపీ



అధికారంలోకి తీసుకురావాలని, తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతామని స్పష్టం చేశారు. మోడీ నేతృాఎత్వంలో నడుస్తున్న భారత ప్రభుత్వంపై ఏ దేశం కూడా కన్నెత్తి చూడలేదన్నారు. బీజేపీ అధికారంలో ఉంది కాబట్టే రామ మందిరం నిర్మాణం జరుగుతోందన్నారు. ఉత్తర్రపదేశ్లో లాండ్ మాఫియా, మైన్ మాఫియా, శాండ్ మాఫియాను బుల్డోజర్తో తొలగించా మన్నారు. బీజేపీని గెలిపిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే లాండ్ మాఫియాను బుల్డోజర్తో తొలగిస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 11కు 11 మంది బీజేపీ కార్పొరేటర్లను గెలిపించిన మాదిరిగానే ఇప్పుడు కూడా సామ రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సామ రంగారెడ్డిని గెలిపించిన అనంతరం ఎల్బీనగర్ ప్రజలంతా అయోధ్యలో నిర్మించిన భవ్య రామ మందిరంను దర్శించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ ,జాతీయ ఖాదీ బోర్డు సభ్యులు శేఖర్ జీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కళ్లెం రవీందర్రెడ్డి, వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్రెడ్డి, కొప్పుల నర్సింహ్మా రెడ్డి, వంగా మధుసూదన్రెడ్డి, నాయికోటి పవన్కు మార్, ప్రేమ్మహేశ్వర్రెడ్డి, రంగా నర్సింహగుప్త, చింతల అరుణ హిసరేందర్యాదవ్,రాదా దిరజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావునగర్ దేవాలయంలో కార్తీక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ ప్రధాన రహదారిలో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదీనంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిత్యం కార్తీక మాస ప్రత్యేక పూజలు, వ్రతాలు జరుగుతున్నాయి. ఆదివారం జరిగిన కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజల అనంతరం లలిత సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాల్లో వారు పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో అజహరుద్దీన్‌కు మద్దతుగా జూబ్లీహిల్స్‌లో భారీ ర్యాలీ

### మార్పు కోరుతున్న జూబ్లీహిల్స్ ప్రజలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ లో ప్రజలు మార్పు కోరుతున్నారని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పోటీదారు మహమ్మద్ అజారుద్దీన్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో రహమత్ నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి, భవానీ శంకర్, ఉపేందర్ రెడ్డి పాల్గొన్న ర్యాలీ యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ నుంచి ప్రారంభమై రహ్మత్ నగర్, కార్మిక నగర్, బ్రహ్మశంకర్ నగర్, స్వరాజ్ నగర్, ఫాతిమా నగర్, శ్రీరాంనగర్, బోరబండ, సుల్తాన్ నగర్, ఏజి కాలనీ,కళ్యాణ్ నగర్, జవహర్ నగర్, మజీద్ గడ్డ, వీడియో గల్లీ, యూసుఫ్ గూడా బస్తి, కె.కె టవర్స్, సారథి స్టూడియో మెయిన్ రోడ్, అంబెడ్కర్ నగర్, యెల్లారెడ్డి గూడా, గణపతి కాంప్లెక్స్, లక్ష్మి నరసింహ నగర్, శ్రీకృాఎష్ణ నగర్, వేంకటగిరి, హైలం కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నవీన్ యాదవ్ పిలువు తో స్వచ్ఛందంగా యువత వందలాది బైక్ లతో అజారుద్దీన్ కి మద్దతుగా పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే పోటీదారు మహమ్మద్ అజారుద్దీన్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ దిశా, దశ మార్చడానికి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## శ్రీనగర్ కాలనీలో కార్తీక మాస వనభోజన మహోత్సవం

### -హాజరైన మాగంటి గోపీనాథ్





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: శ్రీనగర్ కాలనీ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నగర్, ఇంజనీర్స్ కాలనీ పార్క్‌లో ఆదివారం కార్తీక మాస వనభోజన మహోత్సవం ఉల్లాసపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉత్సవాల్లో భాగంగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలుచేసి కాలనీ వాసులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమంలో మాగంటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామినేని శ్రీనివాసరావు, డి.నాగేశ్వర్‌రావు, నరసింహరావు, రాంబాబు, శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు అప్పుఖాన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మూలవిరాట్ విగ్రహం మిస్సింగ్ మిస్టరీని వెలికి తీయాలి

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్త సమితి డిమాండ్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ :శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూలవిరాట్ పురాతన విగ్రహం ఏమైందనేది మిస్టరీగా మారింది. దేవాలయం అధికారులు, ప్రధాన పూజారులు, ఇతర సిబ్బంది మూలవిరాట్ పురాతన విగ్రహంపై పొంతనలేని సమాధానాలు ఇస్తుండడం సందేహాలకు తావిస్తుంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ పురాతన విగ్రహాన్ని ఉద్దేశ్యపూర్వకంగానే మాయం చేశారని విషయం స్పష్టం అవుతుందని శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్త సమితి సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లోనీ దేశోద్ధారక భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్త సమితి అధ్యక్షులు ఎన్.ప్రభాకర్ రెడ్డి , కృష్ణంరాజు మాట్లాడారు. ఇటీవల తమ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ యాదగిరిగుట్టను సందర్శించిందని, అక్కడ విషయాలను పరిశీలించి, నివేదికను సమర్పించిందని తెలిపారు. దీని ప్రకారం సుమారు మూడు అడుగులుగా ఉన్న స్వయంభూ దేవాలయాన్ని 12 ఫీట్ల లోతుకు తవ్వింది నిజమేనని తమ విచారణలో వెల్లడైనట్లు చెప్పారు. కాకతీయ రాజు రుద్రదేవుడి కాలం నాటి 1050 ఏళ్ల కింది శిలాశాసనం ఇటీవలే లభ్యమైందని, ఆయన రాజ్యం పరిసర ప్రాంతాలలోని దేవాలయాలకు బంగారం, వజ్రవైఢూర్యాలు, ఇతర రకాల దానాలు చేయాలని శాసనంలో రాసి ఉన్నదని, దాని ప్రకారం ఆయనతో పాటు అక్కడి భక్తులు దేవాలయానికి అనేక విలువైన ఆభరణాలను దానం చేశారని స్పష్టమౌతున్నదని కమిటీ సభ్యులు తెలిపారు. కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో వైష్ణవ శేత్రమైన అనంతపద్మనాభ స్వామి దేవాలయంలో కోట్ల రూపాయల విలువైన బంగారు, వజ్రవైఢూర్యాలు, ఇతర రకాలు కానుకలతో కూడిన నిధి ఉన్నదని, ఆ లెక్కన వైష్ణవ శేత్రమైన యాదగిరిగుట్ట లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో కూడా విలువైన సంపద ఉండి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన తవ్వకాలలో ఈ మేరకు సంపద బైటపడినట్లుగా భక్తులు , స్థానికులు చెబుతున్నారని పేర్కొన్నారు. అంతా తానై యాదాద్రిని అభివృద్ధి చేసినట్లు చెబుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అసలు తవ్వకాలలో బైటపడిన వస్తువులు , తదితరాలను బాహ్య ప్రపంచానికి ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. దేవాలయంలో విలువైన సంపద బైటపడినందునే నిర్మాణ ప్రక్రియను అంతా గోప్యంగా జరిపించారని , బాలాలయాన్ని దూరంగా ఏర్పాటు చేసారని, పునర్నిర్మాణ పనులను భక్తులు గాని, ప్రజలను కాని చూడకుండా చేశారని వారు అన్నారు. మీడియా సమావేశంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్త సమితి కోశాధికారి మహేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం చేతిలో బీజేపీ, బీఆర్ఎస్‌లు కీలుబొమ్మలు

**ఆ పార్టీని ఓడించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉంది**



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సైదాబాద్ డివిజన్ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ఎంఐఎం పార్టీ చేతిలో కీలుబొమ్మలా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారని మలక్‌పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ఆదివారం సైదాబాద్ డివిజన్‌లోని ప్రెస్‌కాలనీ, న్యూ సైదాబాద్ కాలనీ, సాయిరాంనగర్, ఎల్ఐసీ కాలనీ, మాదవనగర్, కరణ్‌బాగ్ కాలనీలలో ఆయన పాదయాత్ర నిర్వహిస్తూ, ఇంటింటికి తిరుగుతూ ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అవసరం లేకున్న కాలనీలలోని రోడ్లను తవ్వి తిరిగి రోడ్డు వేయడం, మంచినీళ్లు, డ్రైనేజీ పైపులైన్లను కొత్తవి వేస్తామంటూ నమ్మిస్తూ తవ్వకాలు చేసి పాత పైపులు కూడా వేస్తున్నారంటూ స్థానికులు అక్బర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదరదర్శకమైన ప్రజాపాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని, అవినీతి రహితంగా మేం బాధ్యతలు నిర్వహిస్తామని ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అక్బర్ కోరారు. ఎంఐఎం పార్టీకి అభివృద్ధి అంటే తెలియదని, రౌడీయిజం, గుండాయిజం, కబ్జాలు, బెదిరింపులు తెలుసని, పేద, మధ్య తరగతి ప్రజలకు చదువు ఉంటే బాగుపడుతారని వారిని విద్యకు దూరం చేసే దుర్బిద్ధి ఎంఐఎం పార్టీ సొంతమని హెద్దవా చేశారు. మలక్‌పేట్‌లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఎంఐఎం చెప్పినట్లు చేస్తారని, దారుసలాం ఎంఐఎం ఆఫీస్ నుంచి వచ్చే ఆదేశాలే బీజేపీ, బీఆర్ఎస్ అమలు చేస్తారని ఆరోపించారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలు ఒక వైపు కాంగ్రెస్ పార్టీ ఒక వైపు ఉన్నాయని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. విద్యావంతులైన ఓటర్లు ఉన్నారని, మూడు దఫాలుగా ఇదే జరుగుతున్నదన్నారు. ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని అక్బర్ కోరారు. మలక్‌పేట్‌లో ఎంఐఎం, కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ ఉందని, ఎంఐఎంను ఓడించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందనే సత్యాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలని అక్బర్ కోరారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ అధ్యక్షుడు చక్రపాణి, నాయకులు గంట కృష్ణ, మదన్‌బాబు, రవి, రామరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసే ముందు ఆలోచించాలి

**-ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించండి -కెపిహెచ్బి ప్రచారంలో ఎమ్మెల్యే మాధవరం సతీమణి లక్ష్మీబాయి**





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి అన్నారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా ఆయన సతీమణి లక్ష్మీబాయి, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డివిజన్లోని 6, 9 ఫేస్ లు వసంత్ నగర్ లోని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఒక్కరికి బ్యాలెట్ నెంబరు 2 సంఖ్య పై ఓటు వేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తిరిగి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేవలం నాలుగు రోజులు మాత్రమే ఎన్నికలకు సమయం ఉందని ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టం కట్టాలని ప్రజలను కోరారు. జరిగిన అభివృద్ధి కళ్ళ ముందు కనబడుతుందని తిరిగి కులాల కమ్ములాటలతో పబ్బం గడువుకునే పార్టీలకు కాకుండా అందరినీ సమదృష్టిగా చూసే బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావునీ గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగోజిగూడ డివిజన్‌లో జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దేవి రెడ్డి సుధీర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ లింగోజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎల్బీనగర్ బీ ఆర్ యస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. లింగోజిగూడ డివిజన్ పరిదిలోని గౌతమ్ నగర్, శివ పురి కాలనీ , సాయిరామ్ నగర్, న్యూ శివపురి కాలనీ, మాస్ కాలనీ, మణిపురి కాలనీ, లింగోజిగూడ విలేజ్ , ధర్మపురి కాలనీ , విజయపురి కాలనీ, అదికారి నగర్ , అల్తాఫ్ నగర్ కాలనీలలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి సుధీరన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో లింగోజిగూడ డివిజన్ బీ ఆర్ యస్ పార్టీ అద్యక్షులు పర్నే వర్రపసాద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు పగిడిమర్రి తిలక్ రావు,కందికంటి శ్రీదర్ గౌడ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ డెరెక్టర్ కోటగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మల్లారవు శ్రీనివాసరావు ,చిత్తలూరి వెంకటేశ్వర్లు, మధు సాగర్, నరసింహ గుప్తా , జానీమియా, ఖాజా , తోట్ల రాజశేఖర్ రెడ్డి , జాజుల కిషోర్ గౌడ్ , ప్రసన్న లక్ష్మి , ఆశిష్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి , మండల శ్రీదర్ గౌడ్ , వెంకట్ గౌడ్ , వెంకట రెడ్డి , షఫీ, బాస్కర్ గంగపుత్ర , ఇంద్రజీ , ప్రకాష్ , సాయి గౌడ్ ,శేఖర్ వనపోళ్ల పార్వతి, దేవి, అఖిల్ , అనురాధ, రాణీ, సరళ, రవి చందర్ , జయశంకర్ , రాకేష్ , పార్వపు శ్రీదర్ , రాంబాబు , హేమంత్ , నాగరాజు , నవీన్ , అరుణ్ రెడ్డి , సాయి మహేష్ , మురళి ఇంకా పలువురు కార్యకర్తలు అభిమానులు, కాలనీవాసులు పాల్గొన్నారు .

# అభివృద్ధిలో రాజీలేదు

**- యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా**
**-500/- రూపాయలకే గ్యాస్ సిలిండర్ -10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు -ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అభివృద్ధి లో రాజి లేదని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గ భవాని నగర్, అన్నపూర్ణ స్టూడియో క్రింది వైపు స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి కోరారు. యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కల్పిస్తామని, 500/– రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని తెలిపారు. తన తండ్రి పిజెఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని విజయ రెడ్డి తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు చేస్తామని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని,విజయ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు నమ్మొద్దు

## శేరిలింగంపల్లిలో బీజేపీదే విజయం : కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రవికుమార్ యాదవ్





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని మాజీ ఎంపీ,రాష్ట్ర బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ లు అన్నారు.ఆదివారం గచ్చిబౌలి డివిజన్ ,రాయదుర్గం, కొండాపూర్ డివిజన్, పరిధిలోని వెస్టిన్ ప్లాజాలో కమ్యూనిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలో రవికుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే శేరిలింగంపల్లిని మరింత అభివృద్ధి చేస్తాడని అన్నారు.అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు చెప్పే అబద్దపు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు .శేరిలింగంపల్లిలో ఒక్క అభివృద్ధి జరగలేదని అన్నారు.చేసిన అభివృద్ధి ఏంటో ఎమ్మెల్యే గాంధీ చెప్పాలని ప్రశ్నించారు.చెరువుల కబ్జా,ప్రభుత్వ భూములు కబ్జా తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కేసీఆర్ బంగారు తెలం గాణ చేయలేదని, నిరుద్యోగుల తెలం గాణ చేశాడన్నారు. అభివృద్ధి చెందాల ంటే బీజేపీకి ఓటు వేయాలని పిలువు నిచ్చారు.



# నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో టిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం 132-జీడిమెట్ల డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానందని తెలంగాణ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అంతేకాక తెలంగాణా అగ్ని క్షత్రియ కులస్థుల సమస్యలను రానున్న రోజుల్లో ముచ్చటగా మూడోసారి ప్రభుత్వము ఏర్పాటుచేసుకుని పరిష్కరించకుం దామన్నారు. సంక్షేమమే పరమావధిగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ పార్టీని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు తమ్మ వెంకటేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీగు హేమ సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి చిప్పల రామకృష్ణ, కోశాధికారి రాంబుడ్డి శాంతారావు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కెసిఆర్

## ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మనకోసం, మన సంక్షేమం కోసం ఆలోచించే నాయకుడు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడు సీఎం కేసీఆర్ కి మన సంపూర్ణ మద్దతుతో ఐక్యతను చాటుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నంబర్ పై ఓటు వేసి మరో మారు బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని తోట చంద్రశేఖర్ కోరారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్స్ నందు జరిగిన కాపు సంక్షేమ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమానికి ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం, అభ్యుదయం కోసం కృషి చేసిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కాపు సంక్షేమ భవనం కోసం హైటెక్ సిటీకి సమీపంలో 7 ఎకరాల భూమి కేటాయించిన మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానందలు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మన, తమ బేధం లేకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని కాపు సంక్షేమ భవనం కోసం దేవేందర్ నగర్ లో 2000 గజాల స్థలం కేటాయించామని, ఎన్నికల అనంతరం భవన నిర్మాణానికి శంకుస్థాపన



చేసుకుందామని తెలియజేశారు. అనంతరం కాపు సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ అనునిత్యం మాతో ఉంటూ మా సంక్షేమం కోసం కృషి చేసే బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే కే.పీ.వివేకానందకే మా మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సంఘం సభ్యులు పరస పరమేశ్వరరావు, భగవాన్, కార్పొరేటర్ రావుల శేషగిరి, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ కాపు సంక్షేమ సంఘం నాయకులు ఎం.ఎస్. వాసు, హెచ్ఎంటి సుబ్బారావు, డేగల కృష్ణమూర్తి, గొలిశెట్టి కృష్ణమూర్తి, పుప్పాల మల్లికార్జున్, మూర్తి, ఆంజనేయులు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ సమస్యలు తీరుస్తాం

## -జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



వెంగళరావునగర్/రహమత్‌నగర్, మేజర్‌న్యూస్: ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వారు ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. పార్టీ అభ్యర్థి అజారుద్దీన్‌తోపాటు కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, నేతలు భవానీ శంకర్, ఉపేందర్‌రెడ్డి తదితరులు ఎన్నికల ప్రచార రథంపై నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు రహమత్‌నగర్ చౌరస్తాలో మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ బస్తీలు, కాలనీల్లో ఎన్నో సమస్యలు నెలకొని ఉన్నాయని, తమకు ఒక్కసారి అవకాశం కలిపిస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఇప్పటి వరకు ఉన్న అధికార పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిందని, అందుకే ప్రజలందరూ ఈసారి కాంగ్రెస్ పార్టీనే గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం వారంతా వందలాది మంది కార్యకర్తలు వెంటరాగా వివిధ బస్తీలు, కాలనీల్లో పర్యటించి ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ సభ్యుల ప్రచారం



కొంపల్లి మేజర్ న్యూస్ ; కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీంలు అమలు కావాలంటే, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ హాయంలోనే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చిందని, ప్రాజెక్టులు నిర్మించి రైతులకు సాగునీరు అందించిందని, రైతులకు ఏ కాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అన్నారు. కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని 8వ వార్డు జయభేరి బ్యాంక్ కాలనీలో నిర్వహించారు. ఓటర్లకు 6 గ్యారంటీల గురించి తెలియజేసి, అభ్యర్థి కోలన్ హనుమంత్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించేందుకు చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని చూసి తనను గెలిపించాలని గోశామాల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నందకిషోర్ వ్యాస్ బిలాల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .ఆదివారం గన్ ఫౌండ్రీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్త ఆధ్వర్యంలో పలు బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నందు బిలాలను స్థానిక మహిళలు హారతులు పట్టి, మెడలో పూల దండలు వేసి ,పూలు జల్లుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు .పేదల అభివృద్ధి కోసమే దళిత బంధు, బీసీ బందు మైనారిటీ బందు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,డబుల్ బెడ్ రూములు అందించాడని తెలిపారు తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే గోశామాల్ ను గచ్చిబౌలి చేస్తానని వెల్లడించారు . గన్ ఫౌండ్రీ డివిజన్లో మమతా సంతోష్ గుప్తా కు అండగా నిలిచి ,అభివృద్ధిని కారు కంటే వేగంగా పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం : హన్మంత్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో చుట్టుపక్కన ప్రాంతాలలో భారీ ఎత్తున రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో యువకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు కార్యకర్తలు, టిడిపి సభ్యులు సోదరులు భారీ సంఖ్యలో జనసముద్రంలో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహం కార్యకర్తల్లో పట్టుదల కాంగ్రెస్ పార్టీ అభిమానుల గుండెల్లో ప్రేమ చూస్తుంటే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని తెలుస్తుంది. ఈ రోడ్ షో దారిలో నియోజకవర్గ ప్రజలందరూ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి పూల వర్షం కురిపిస్తూ హారతులు పడుతూ పటాకీలు పేలుస్తూ సందడి చేస్తూ ఆహ్వానం పలికారు. రోడ్ షో జరిగే ప్రతి ప్రాంతం ఒక పండగ వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, అబ్బూరి సాయి, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి, బి రవి, కుమార్ యాదవ్, ప్రేమ్ కుమార్, నరసింహా యాదవ్ నరసింహారెడ్డి, ప్రవీణ్, శంకర్, రాజు, బబ్బూరి ప్రసాద్, నాగరాజు దురిసెల, మహేష్ సందిరెడ్డి, మురళీకృష్ణ మొక్కపాటి, మహేష్ పులివర్తి, రాజేందర్, రామారావు ఎం, కిరణ్, కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బ్రిటీష్ పార్లమెంట్లో తెలంగాణ సంస్కృతి,చేనేత వస్త్రాల ప్రదర్శన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచ వారసత్వ వారోత్సవం ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ హౌస్లో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు మరియు భారతదేశ చేనేత సంప్రదాయాలపై ప్రదర్శన జరిగింది . సంస్కృతి సెంటర్ ఫర్ కల్చరల్ ఎక్సలెన్స్ ద్వారా నిర్వహించబడిన, ★హస్త శిల్పం★ అనే ఈవెంట్ని మాజీ ఇంధనం మరియు వాతావరణ మార్పుల మంత్రి, పార్లమెంటు సభ్యులు బరోనెస్ వర్మ హోస్ట్ చేశారు. సంప్రదాయాలు మరియు వారసత్వాన్ని పరిరక్షించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు విస్తారమైన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పని కోసం సంస్కృతి కేంద్రాన్ని ప్రశంసించారు. పోచంపల్లి చేనేత మరియు తెలంగాణ జానపద సంప్రదాయాలను మహంకాళి అమ్మవారికి నృత్య నివాళి ద్వారా వనమాల గోపతి సమర్పించగా, మరో తెలుగు అమ్మాయి అనన్య విలిన అరుణాచల్ ప్రదేశ్లోని అపటాని గిరిజన నృత్యాన్ని ప్రదర్శించారు, ఇది విభిన్న సంస్కృతుల మేళవింపుకు నిజమైన ప్రదర్శన. రాజస్థాన్, సింధ్, పశ్చిమ బెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, కేరళ మరియు ఒడిశాలోని చేనేత మరియు నేత సంప్రదాయాలను చక్కగా ప్రదర్శించారు. ఈవెంట్కు హాజరైన వారి నుండి విశేషమైన మరియు అర్థవంతమైన కంటెంట్ కోసం అసాధారణమైన అభిప్రాయాన్ని పొందారు, ఇది బ్రిటిష్ పార్లమెంట్లో మొదటిసారి. ప్రముఖ గాయని-గేయరచయిత రేణు గిడూమల్ సమర్పకులను పరిచయం చేయగా, సంస్కృతి సెంటర్ వ్యవస్థాపక-ట్రస్టీ రాగసుధ వింజమూరి కృతజ్ఞతలు తెలిపారు.

# కొలను హన్మంత్ రెడ్డికి మద్దతుగా కె.పి. విశాల్గౌడ్ ప్రచారం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కె.పి. విశాల్గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల్లో ఎటువంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందలేదన్నారు. ధనార్జనే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారు. స్థానిక శాసనసభ్యుని అండతో ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను అమ్ముకుంటున్నారు. దళితబంధును డబ్బున్న వారికి ఇచ్చి వారి వద్ద కమిషన్లు పంచుకుంటున్నారు. జీడిమెట్ల గ్రామంలో యుజిడి లైన్లు కానీ, సిసి రోడ్డు పనులు గానీ నా యొక్క చొరవతో చేపట్టినవేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తామన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్



పార్టీ అభ్యర్థి కొలను హనుమంతరెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేకు దశరథ్, రంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం : కె.యం. ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేదలు, బహుజనులు, ఆదివాసీ లు, మైనార్టీలు, దళితుల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్ అన్నారు. ఆదివారం 127 రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం. ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ ఆధ్వర్యంలో విజయనగర్ కాలనీ, మారుతినగర్, నంద నగర్, గాంధీనగర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం. ప్రతాప్ మాట్లాడుతూ దుష్ట అహంకార పరిపాలనను అంతమొందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్గౌడ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది, కానీ అది నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. అన్నీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ మాటల గారడీతో ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటువేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంతరెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 127 రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు పెరిక శివ, మాజీ వార్డు సభ్యులు పాషా, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు మియా, గౌస్, మేకల యల్లయ్య, పాషా, శంకర్, అఖిల్, బుచ్చిరెడ్డి, మదన్గౌడ్, యూసుఫ్, అల్తాఫ్, కుమార్, భగత్సింగ్నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు అల్లాబక్ష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పట్టం కడదాం

## అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకుందాం

## స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెటి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం కోసం, ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి ఎల్బీనగర్ అభివృద్ధి ప్రధాత డాక్టర్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవాలని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్ కుమార్ తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటు ప్రజా సంక్షేమం కోరే నాయకులు ఈ సమాజానికి ఎంతో అవసరమని అలాంటి నిజమైన ప్రజా నాయకుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అభివృద్ధికి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన సూర్యతో మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా ఎల్బీనగర్ అభివృద్ధి సాధించడంలో కీలక భూమిక పోషించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గం పరిధిలోని ఏ కాలనీకి వెళ్లినా పచ్చదనంతో కూడిన పార్కులు, విద్యార్థులు, యువతతో సందడిగా కనబడే ఆటస్థలాలు కనబడతాయని అవన్నీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ద్వారానే ఏర్పాటు అయ్యాయి అన్న విషయం నియోజకవర్గం ప్రజలకు విధితమేనని, ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు, సాగర్ హైవే, ఎల్బీనగర్ – నాగోల్ హైవేలు అపుడెట్ల ఉండే ఇప్పుడు ఎట్లా ఉన్నాయన్న విషయాన్ని ఎల్బీనగర్ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని దేశంలో ఏ నగరంలో లేని విధంగా స్కైవేలు, ఫ్లై వోవర్లు, అండర్ పాస్‌లు ఏర్పాటు చేసిన అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిదని అలాంటి అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే ప్రజా నాయకుడు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించుకోవడం నియోపజకవర్గంలోని ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించి ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎఐఎంఐఎం అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ ప్రచారం

## జూబ్లీహిల్స్‌లో డ్రైనేజి సమస్య పరిష్కరిస్తా : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్



హైదరాబాద్ , మేజర్ న్యూస్ ; జూబ్లీహిల్స్ లో డ్రైనేజి సమస్య పరిష్కరిస్తా అని ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ పేర్కొన్నారు. ఎఐఎంఐఎం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేఅభ్యర్థి మహ్మద్ రషీద్ ఫరాజ్ ఎన్నికల పాదయాత్ర లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పరిసర కాలనీలు లో ఎన్నికల ఇంచార్జి అన్వర్ సాదత్ సాహబ్ తో కలిసి నిర్వహించారు. కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ నర్సింగ్ రావు, సులేమాన్, ఎఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ సభ్యులు, క్రియాశీల సభ్యులు శ్రేయోభిలాషులు హాజరయ్యారు. 30 నవంబర్ 2023న ఎఐఎంఐఎం కి అనుకూలంగా విలువైన ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి



మెగా సిటీ నవ కళా వేదిక అధ్వర్యంలో న్యాయశ్రీ ఆవార్డు లు ప్రధానం చేశారు. సూరేపల్లి నంద తెలంగాణ హై కోర్టు న్యాయ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అంకెనపల్లి మల్లికార్జున్ రాఘవ సాయి కుమార్ సాం ఖ్యా నాథ్ ఈ కార్య క్రమం నిర్వహించారు.
.ముషీరాబాద్.మేజర్ న్యూస్

# అభివృద్ధికే ఓటు వేయండి

## - శేరిలింగంపల్లి అభ్యర్థి, అరెకపూడి గాంధీ - గచ్చిబౌలి డివిజన్‌లో విస్తృత ప్రచారం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్: తెలంగాణను అన్ని రంగాల్లో అభివృాఎద్ది చేసిన సీఎం కేసీఆర్ను మూడోసారి సీఎం చేయాలని, అభివృాఎద్ధికే ప్రజలంతా పట్టం కట్టాలని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి, అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా,పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృాఎద్ది కండ్ల ముందు కనిపిస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 9 వేల కోట్ల రూపాయిలతో అభివృాఎద్ధి పనులు చేపట్టామన్నారు. 3వ సారి అధికారంలోకి రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామని చెప్పారు.సీఎం కేసీఆర్ మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం మరింత అభివృాఎద్ధి సాధించాలంటే 30న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## హెచ్ఎమ్ఏటీలో ఘనంగా బి.కె. కుమార్ స్మారకోపన్యాసం



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( ) భవనంలోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో డా.బి.కె. కుమార్ స్మారక ఉపన్యాసం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా. గోపాలకృాఎష్ణ ప్రారంభోపన్యాసం చేసి అందరినీ ఆహ్వానించారు. డా.బి.కె.కుమార్ ఈ అసోసియేషన్ కు చివరి వరకు సేవలు అందించాడని , తమందరికీ ఆదర్శవంతుడని , హోమియో వైద్యం సమాజానికి అందేలా విశేష కృాఎషి చేశారని కొనియాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ.. హెచ్ఎంఏటి లో జరిగే వైద్య సేవలు , ఇతర కార్యక్రమాల గురించి వివరించారు. డా. బి. కె. కుమార్ ను స్మరిస్తూ , తను ఈ అసోసియేషన్ ద్వారా ఉచిత హోమియో వైద్య సేవలు అందిస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించారని తెలిపారు. ఈ సందర్భంగా సి. ఓ. పి.డి ( క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ) అంశం పై డా.రమణా రావు ప్రసంగించారు. తను చికిత్స చేసిన సి. ఓ.పి.డి. కేసు వివరాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు , డా. మానిక్ ప్రభు , ప్రోగ్రామ్స్ కో – కన్వీనర్, డా. వేణుగోపాల్ గౌరీ , సహాయ కార్యదర్శి డా. గౌతం రాళ్లబండి , మెంబర్ డా. సాయి శ్వాఎతి , డ్యూటి డాక్టర్ డా. హర్షిత ఊరే , డా. హిమబిందు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్- కర్ణాటక సీఎం సిద్దరామయ్య

ముషీరాబాద్,మేజర్‌న్యూస్‌: బాగ్‌లింగంపల్లి పరిధిలోని అంబేద్కర్ కాలేజీ చౌరస్తాలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య బహిరంగ సభలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి 2 సీట్లు మాత్రమే వస్తాయని , టీఆర్ఎస్ ఓడిపోతుందని అన్నారు. పహిల్వాన్ అంజన్‌కుమార్ యాదవ్ గెలుపు ముషీరాబాద్‌లో ఖాయమైందని అన్నారు. రెండుసార్లు ఎంపీ అయిన అంజన్‌కు సుదీర్ఘరాజకీయ అనుభవం ఉందని అన్నారు. జైతెలంగాణ,జై కాంగ్రెస్ అని ఆయన నినాదాలు చేసారు.కర్ణాటకలో హామీ ఇచ్చిన పథకాలను అన్నీ అమలు చేసామని ,కర్ణాటకకు వచ్చి చూడాలని ఆహ్వానం పలికారు. తెలంగాణ సీఎం కేసీఆర్,మంత్రి కేటీ రామారావుకు ఆయన బహిరంగంగా ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ పార్టీ మాటమీద నిలబడే పార్టీ అని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. కేసీఆర్‌కు ఓడిపోతామనే భయం పట్టుకుందని అన్నారు. పేదల పక్షాననిలిచే కాంగ్రెస్ కావాలా?పెద్దల పక్షాన నిలిచే(ఆదాని,అంబానిపక్షాన నిలిచే) బీజేపీ పార్టీ కావాలా?-అని ఆయన ప్రజల్నిప్రశ్నించారు.అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని ఇవ్వడం వల్లే ప్రభుత్వాలు నడుస్తున్నాయని తను సీఎం అయినా మోడీ పీఎం అయినా ,కేసీఆర్ సీఎం అయినా రాజ్యాంగ భిక్షే నని,కానీ బీజేపీ-బీఆర్ఎస్ లు రాజ్యాంగాన్ని మార్చాలని అంటున్నాయని ఆగ్రహం వ్యక్తం



చేసారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఈ ప్రభుత్వాల పాలన ఉందని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలనుఆయన వివరించారు.కర్ణాటకలో అమలు అవుతున్నతీరును తెలిపారు.తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని సిద్దరామయ్యఅన్నారు.కన్నడలో ఆయన ప్రసంగించారు.

## ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలికిన గర్దాసు శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బిజెపి ఓబీసీ సెల్ జాతీయ నాయకులు గర్దాసు శ్రీనివాస్ నేత ఘన స్వాగతం పలికారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా గర్దాసు శ్రీనివాస్ నేత ఘన స్వాగతం పలికి ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఓబీసీ సెల్ బిజెపి జాతీయ నాయకులు గర్దాసు శ్రీనివాస్ నేత మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతి శక్తివంతమైన నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ తదుపరి మేలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైతం బిజెపి అధికారంలోకి వచ్చి తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటుందన్నారు.

## ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటాం.. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్‌శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకుంటా మని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయలులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, ఫారూఖ్, నాగరాజు, ఖలీమ్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా బండి రమేష్‌ని గెలిపించండి

-కూకట్ పల్లి అభివృద్ధి చేసి చూపుతాం -బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని కూకట్ పల్లి అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేసుకోవాలని అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమాదేవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ సతీమణి లకుమాదేవి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం కేపీహెచ్బీ పరిధిలో పలుచోట్ల పాదయాత్రతో ఇంటింటికి ఓటు వేయాలని కోరారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కరపత్రాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచారంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ లోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి ప్రచారం... బీజేపీ, బీఆరెస్ లను చూసిన మీరు ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వాలని... చేతి గుర్తుకు ఓటయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామ రంగారెడ్డిని గెలిపించుకుందాం

అభివృాఎద్ధి బాటలు పరుచుకుందాం

- జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించుకుందామని, అభివృాఎద్ధి బాటలు పరుచుకుందామని జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని ప్రియదర్శిని కాలనీ, ప్రగతి నగర్ కాలనీలతో పాటు పలు కాలనీల్లో ఆయన బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జన హృాఎదయ నేత, ప్రజా సేవకుడు సామ రంగన్నను గెలిపించుకుందామన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కడారి యాదగిరి యాదవ్, కుమార్ యాదవ్, రమేశ్ చారి, మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీల జాతర

● ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ ● ఇంటింటికీ ప్రచారంతో ముందుకెళ్తున్న ఎల్బీనగర్ అభ్యర్థి సుధీర్ రెడ్డి

● వార్డుల వారీగా నాయకులు, కార్యకర్తల ప్రచారం ● ర్యాలీలు, సభలకు కదంతొక్కుతున్న శ్రేణులు, అభిమానులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రచారంలో బీఆర్ఎస్ కదనోత్సాహంతో దూసుకుపోతున్నది. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు, ర్యాలీలు, ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. బతుకమ్మలు, కోలాటాలు, కళాకారుల విన్యాసాల నడుమ అశేషంగా తరలివస్తున్న శ్రేణులు, అభిమానులతో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం మొత్తం గులాబీల జాతర కొనసాగుతున్నది. ముఖ్యంగా నియోజకవర్గంలోని మన్సూరాబాద్, హయత్ నగర్, నాగోల్ డివిజన్ల పరిధిలోని ఆయా కాలనీల్లో ఎక్కడ చూసినా గులాబీ జెండాలు దర్శనమిస్తుండడంతో, సుధీర్ రెడ్డి విజయం ఎప్పుడో ఖాయమైందని, మెజార్టీయే లక్ష్యంగా శ్రేణులు పని చేస్తున్నాయని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

**ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్..** బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతున్నది. ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇంటింటి ప్రచారంతో ముందుకెళ్తున్నారు. ర్యాలీలు, సభలు, ఆత్మీయ సమ్మేళనాలతో ప్రతి ఒక్కరినీ కలుసుకున్న ఆయన, ఇప్పటికే నియోజకవర్గాన్ని రెండు, మూడు సార్లు చుట్టేశారు. ప్రచారం మరో రెండు, మూడు రోజుల్లో ముగియనుండడంతో మరోమారు పార్టీ నాయకులు, శ్రేణులతో కలిసి ప్రచారం చేస్తున్నారు. అదేవిధంగా కార్యకర్తలు వార్డుల వారీగా ఇంటింటి ప్రచారం చేస్తూ ఇతర పార్టీల కంటే ముందుంటున్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిశానిర్దేశంతో ప్రతి రోజు ప్రణాళికా బద్ధంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో స్థానిక బీఆర్ ఎస్ శ్రేణులు ఆయా కాలనీల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారు. వారు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి కూడా స్పందన బాగుందని చెబుతున్నారు.

**ఉత్సాహాన్ని తీసుకువచ్చిన మంత్రి కేటీఆర్ రోడ్ షో :** ప్రచారంలో ఇతర పార్టీలను వెనక్కి నెట్టి దూసుకుపోతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రోడ్ షోతో మరింత ఉత్సాహంతో ఉన్నారు. ఇటీవల నియోజకవర్గంలోని ఆయా డివిజన్లలో మంత్రి కేటీఆర్ తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. జయహో బీఆర్ఎస్, జై కేసీఆర్ అంటూ కార్యకర్తల నినాదాలతో వీధులన్నీ మార్మోగాయి. నిరంతరం ప్రజలతో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని ఆశీర్వదించాలని మంత్రి తన ప్రసంగంలో కోరారు. ఈ రోడ్ షోకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మెజార్టీయే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా గౌడ్, శెట్టిబలిజ కార్తీక వన సమారాధన కార్యక్రమం

● పెద్ద ఎత్తున హాజరైన గౌడ్, శెట్టి బలిజ కులస్తులు ● సమన్వయంతో ముందుకు సాగుదాం - హక్కులను సాధించుకుందాం

● గౌడ్, శెట్టి బలిజ ప్రతినిదుల ఏకాభిప్రాయం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్కాలనీలోని ఛత్రపతి శివాజీ గ్రౌండ్‌లో ఆదివారం గౌడ్, శెట్టి బలిజన సంక్షేమ సంఘం ఆద్వర్యంలో వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి గౌడ్ శెట్టి బలిజ కులస్తులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం ప్రతినిధులు మహిళలు, చిన్నారులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ గౌడ్, శెట్టి బలిజ కులస్తుల సమస్యలు అనేకం ఉన్నాయని, సమస్యల పరిష్కారంలో పాలక వర్గాలు నాన్చుడి ధోరిణ వహిస్తున్నాయని, అందుకోసం సమన్వయంతో ముందుకు సాగాలని ఐకమత్యంతో ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 50 సంవత్సరాలుగా నగరంలో ఉన్నా కూడా తమను ఆంధ్రులుగా చూడడం మనకు వచ్చే రిజర్వేషన్లను తీసేసి తమకు అన్ని విధాలుగా ఆన్యాయం చేస్తున్నారని, శెట్టి బలిజతో సహా 26 కులాలను బిసి జాబితా నుండి తొలగించడం బాదాకరమని, తమను బిసి జాబితాలో చేర్చే వారికే తామందరం మద్దతు ప్రకటించాలని ఈ సందర్భంగా సంఘం ప్రతినిదులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో పోటీ చేస్తున్న బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అభ్యర్దులు పాల్గొని గౌడ్,శెట్టి బలిజ సంక్షేమానికి అబివృద్ధికి కృసి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ్, శెట్టి బలిజ సంక్షేమ సంఘం వనస్థలిపురం అధ్యక్షులు పి.వి.వి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు పి. దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి గుత్తుల మూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతపల్లి వెంకట దుర్గాప్రసాద్, కాంద్రేగుల సూర్యనారాయణమూర్తి, బాలరాజు, పంపన వెంకటేశ్వర్‌రావు, శీలం కొండ్రయ్య, పుండరీకాక్షుడు, బి. టి ప్రసాద్, త్రిమూర్తులు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

● హుడా పార్కులో శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఎన్నికల ప్రచారం

● అభివృద్ధి సంక్షేమం కోసం సుధీర్‌రెడ్డిని గెలిపించుకుందాం

● శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్



ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతి తెలంగాణ పౌరుడు మద్దతు పలికి బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న అభివృద్ధి ప్రదాత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఎల్బీనగర్‌లో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు శివారు కాలనీలకు సైతం తాగునీరు, డ్రైనేజీ వసతి, రహదారులు ఏర్పాటు చేయించిన అభివృద్ధి ప్రధాతకు కాలనీల వాసులు అండగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు.

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తు దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చి దిద్దుతున్న

## రాష్ట్ర అభివృద్ధికి దేశానికే ఆదర్శం..

-ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ విజయం పక్క

-బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొండ సాయి కిరణ్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొండ సాయి కిరణ్ గౌడ్ అన్నారు. ఆదివారం ఓ సమావేశంలో సాయి గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మూడు గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా 24 గంటల కరెంటిస్తున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలి అని అన్నారు. ఎరువుల ధరలు, మోటర్లకు మీటర్లు పెట్టి మోసం చేస్తున్న బీజేపీకి ఓటు వేయొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కష్టాలు తప్పవన్నారు.ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకులు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడానికి వస్తున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నా జన్మ ధన్యమైంది: రేవెల్లి రాజు

ప్రధాని మోదీతో కరచాలనం చేసే అవకాశం వస్తుందని కలలో కూడా అనుకోలేదు



ఉప్పల్ మేజర్ న్యూస్ : జీవితంలో కొన్ని అనుకోని సందర్భాలు ఎదురౌతుంటాయి. అవి ఎనలేని సంతోషాన్ని, ఆనందాన్ని నింపుతుంటాయి. జీవితాంతం ఒక తియ్యని జ్ఞాపకంగా మిగిలిపోతుంటాయి. అలాంటి సంఘటనే ఒకటి ఆదివారం జరిగింది. సహజంగా ఏ వ్యక్తికైనా దేశంలో అత్యున్నతమైన పదవులలో వున్న వారిని దగ్గరగా చూడాలని వుంటుంది. వారితో కుదిరితే మాట్లాడాలని వుంటుంది. ఒక పోటో తీసుకోవాలని వుంటుంది. అలాంటి వ్యక్తితో కరచాలనం చేసే అవకాశం వస్తే ఆ ఆనందానికి అవదులుండవు. అలాంటిదే రేవెల్లి రాజు విషయంలో నిజమైంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ లో ఎన్నికల ప్రచారానికి హైదరాబాదు వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే అవకాశం రేవెల్లి రాజు కు కూడా వచ్చింది. అయినా ఒక సందేహం... ప్రధాని నా వైపు చూస్తాడా...అనుకున్నాడు. కానీ ఏకంగా ప్రధాని మోడీ చిరునవ్వుతో రేవెల్లి రాజు స్వాగతం అందుకున్నారు. రేవెల్లి కి కరచాలనం ఇచ్చారు. దాంతో రేవెల్లి రాజు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## కళ్ళను కట్టి పడేసిన హిమాలయ చెరువులు



వెంకటగిరి రాజా సత్యప్రసాద్ యాచేంద్ర తీసిన నదులు, చెరువులు ఛాయా చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హిమాలయ పర్వతాలు ల్యాండ్ స్కేప్ చిత్రాలు చూపరుల కళ్ళను కట్టి పడేసాయి! బంజారాహిల్స్ ఐకాన్ ఆర్ట్ గ్యాలరీ లో వారం రోజులు పాటు వాక్ ఆఫ్ వాటర్ పేరిట ఈ ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేశారు. భారతదేశం లో హిమాలయ ప్రాంతాల్లో అందమైన చెరువులు, నది ప్రవాహాలను ఆయన కెమెరా తో పట్టుకున్న తీరు అద్భుతంగా ఉంది. ఇవి కేవలం ప్రవహించే నీరు కాదని దేశ ప్రజలకు వెలుగు, శాంతి కి నిర్వచనంగా సత్య ప్రసాద్ అభివర్ణించారు. ఫోటోగ్రఫీ తన కళాభిరుచి అని, ఇప్పటికీ 30 సార్లకు పైగా హిమాలయాలను సందర్శించి ఫోటోలను తీసినట్లు సత్యప్రసాద్ యాచేంద్ర తెలిపారు. దేశ వ్యాప్తంగా అనేక ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. తనకు హిమాలయ ఫోటోగ్రఫీ ఎంతో సంతృప్తి ని ఇచ్చిందని చెప్పారు. జంట నగరాల్లోని పలువురు ప్రకృతి ప్రేమికులు, ఫోటో ప్రియులు ఈ ప్రదర్శన ను సందర్శించి సత్యప్రసాద్ యాచేంద్ర ను అభినందించారు...ముషీరాబాద్ మేజర్ న్యూస్



చర్లపల్లి కి చెందిన బొడిగే రాజు,రవి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి పూజలో, హరి నాయి గారి కూతురు నూతన వస్త్రాలంకరణ మరియు చిలకా నగర్ కి చెందిన ప్రసాద్ గారి నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ .

# సీఎం కేసీఆర్ సహకారంతోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

● తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణం ● బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

● కూకట్‌పల్లి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సీఎం కెసిఆర్ సహకారంతోనే కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృఎద్ధి చేశానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కూకట్ పల్లి డివిజన్లోని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ తన సొంత గ్రామమైన కూకట్ పల్లి నేడు అన్ని రకాలుగా ఎటువంటి సమస్యలు లేని డివిజన్ గా తీర్చిదిద్దానని తెలిపారు. ఒకప్పుడు కూకట్ పల్లిలో ఆడపిల్లలు మంచినీళ్లు కోసం బిందులతో నిలబడి నానావస్తులు పడేవారని అన్నారు. నేడు ఆ పరిస్థితి లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది డివిజన్లకు లక్షల్లో గ్యాలన్లతో నీటి ట్యాంకులు నిర్మించడమే కాకుండా భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది లేకుండా భూగర్భ నీటి పైప్లైన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు. నేడు శాంతిభద్రతలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా హైదరాబాద్ మారిందని అన్నారు. ప్రపంచంలో ఉన్న అతిపెద్ద కంపెనీలు హైదరాబాదులో తమ పెట్టుబడులు పెట్టి ఇక్కడున్న యువతకు అనేక ఉద్యోగాలు కల్పిస్తున్నాయని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా కూకట్పల్లిలోని 436 ఏళ్ల చరిత్ర గల రామాలయం పునర్నిర్మాణం.. చిత్తారమ్మ దేవాలయం.. మసీదు.. చర్చిలు అన్ని విధాలుగా అభివృఎద్ధి పరిచామని తెలిపారు. రాబోయే రోజుల్లో కారు గుర్తుపై ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎన్నుకుందామని తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ ఓటమి ఖాయం



ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి సైనిక్ పురిలోని బండారి లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ హెచ్.బీ.కాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావనిమణిపాల్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, ఉప్పల్ నియోజకవర్గంలో ఓటమి ఖాయమని తెలిసి రేవంత్ రెడ్డి చిల్లర పనులకు, చీప్ ట్రిక్స్ కు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి 50 లక్షలకు ఎమ్మెల్సీని కొనబోయి దొరికిన దొంగ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. కర్ణాటక ప్రభుత్వం చట్టవిరుద్ధంగా ఎలక్షన్ కోడ్ ను పట్టించుకోకుండా తెలంగాణలో ప్రకటనలు ఇస్తుందని దీనిపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పంచుతున్న గ్యారంటీ కార్డులు బోగస్ కార్డులని రాష్ట్ర, ఉప్పల్ ప్రజలు నమ్మొద్దన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి గెలువు ఖాయమయ్యిందన్నారు. ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

# మెగా అబాకస్ పోటీలు ప్రారంభం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఎస్ఐపి నేషనల్ ప్రాడిజీ-2023, 20వ జాతీయ అబాకస్ పోటీలను ఆదివారం శంషాబాద్లో క్లాసిక్ కన్వెన్షన్ త్రీ లో నిర్వహించారు. పిల్లల కోసం భారతదేశపు అతిపెద్ద నైపుణ్యాభివృద్ధి సంస్థ అయిన ఎస్ఐపి అకాడమీ దీనిని నిర్వహించింది. డి.ఆర్. గార్గ్, తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యదర్శి, సీఈవో దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్ గార్గ్ మాట్లాడుతూ.. గత కొన్ని పదవ తరగతి పరీక్షల ఫలితాలను గమనిస్తే గణిత సబ్జెక్టులో 40 శాతం మంది ఫెయిలయ్యారు. పిల్లల నిర్మాణ సంవత్సరాల్లో నైపుణ్య శిక్షణ తీసుకుంటే గణితం పట్ల వైఖరిలో విపరీతమైన మార్పును తీసుకురాగలదు. సైన్స్, టెక్నాలజీ, కంప్యూటర్లు మరియు మానవ పురోగతికి గణితం కీలకం. ఒక పిల్లవాడు గణితంలో నమ్మకంగా ఉంటే, అతని పూర్తి సామర్థ్యాన్ని చేరుకోకుండా ఏదీ ఆపదు. నా కెరీర్లో ముందుగా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణకు నేను బ్యూరోక్రాట్గా ఉన్నప్పుడు ఈ పద్ధతి నాకు తెలిసి ఉంటే బాగుండేది. నేను ఈ కార్యక్రమాన్ని అమలు చేసి భారీ మార్పు తెచ్చి ఉండేవాడిని. మానవ కాలిక్యులేటర్లు అద్భుతాలు చేస్తున్న ఈ చిన్నపిల్లలను చూడటం ఒక అద్భుతమైన అనుభవం అని అన్నారు. ఇది ఒక అతి పెద్ద పోటీ. ఇది భారీ పోటీ. ఇలాంటి పోటీల్లో పాల్గొనడం వల్ల పిల్లలకు గొప్ప అనుభవం, ఆత్మవిశ్వాసం లభిస్తాయి. రికార్డు స్థాయిలో 4700 మంది పాల్గొంటున్నారని అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ విక్టర్ ప్రకటిం చారు. భారతదేశంలో పిల్లల కోసం స్కిల్ డెవలప్మెంట్ ఉద్యమంలో ఛాంపియన్ అయిన దినేష్ విక్టర్ మాట్లాడుతూ అబాకస్ ప్రోగ్రామ్ ఏకాగ్రత వంటి అనేక నైపుణ్యాలను అందిస్తుంది. అంకగణితంలో మెరుగైన పనితీరు, ఆత్మవిశ్వాసం మరియు దృాఎశ్య నైపుణ్యాలు పెరుగుతాయని అన్నాబు. ఈ కార్యక్రమం ద్వారా పదునైన తెలివితే టలు కలిగిన పిల్లల వికాసానికి పెద్దపీట వేస్తుంద న్నారు. ఈ పోటీ రెండు రౌండ్లలో జరిగింది మరియు పిల్లలు అబాకస్, గుణకారం, భాగహారం మరియు దృాఎశ్య గణిత మొత్తాలను కవర్ చేస్తూ 11 నిమిషాల్లో 300 గణిత సమస్యలను పరిష్కరిం చారు. భారతదేశంలో మరియు అంతర్జాతీయంగా జరిగిన పోటీల పరిమాణం మరియు నమూనా కోసం మునుపటి సంవత్సరం ఈవెంట్లు 4 బుక్ ఆఫ్ రికార్డ్లను సాధించాయి. అబాకస్ ఇండియా ఉద్యోగులతో పాటు ఈ భారీ పోటీని చూసేందుకు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ వేడుకకు మొత్తం 12000 మందికి పైగా హాజరయ్యారు. అకాడమీ ఇండియా 2003 నుండి ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృాఎద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తోంది, ఇది పిల్లల మానసిక సామర్థ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఈ కార్యక్రమం 23 రాష్ట్రాలు, 350+ నగరాలు, 850+ కేంద్రాలలో ఉనికిని కలిగి ఉంది మరియు ఇప్పటివరకు పది లక్షల మంది పిల్లలకు శిక్షణనిచ్చింది. అబాకస్ ప్రోగ్రామ్ ప్రపంచ వ్యాప్తంగా 11 దేశాల్లో ఉంది.

### అత్యధిక మెజారిటీతో

# గాంధీ హ్యాట్రిక్ తథ్యం

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజల కోరుకుంటున్నారని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీ వాసులు గోపాల్ యాదవ్, నదీమ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాగం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని కోరుకుంటున్నారని అన్నారు. అది సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమవుతుందని గుర్తించారని తెలిపారు. రోజురోజుకు బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని, వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ కార్యకర్త సమిష్టి కృాఎషితో ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలుపుకు కృాఎషి చేయాలనీ అన్నారు. పార్టీలో చేరిన వారిలో సింగ్, అజ్జు భాయ్, విట్టల్ చారీ, నయీమ్, ముజ్జు, సుధాకర్ రెడ్డి, ఘనపురం రవీందర్, గణేష్, ముకేశ్, ముజీబ్, శివ, చారీ, సైదులు, సురేష్, తుకారం తదితరులు గులాబీ కండువా కప్పుకున్నారు.



# బీజేపీ విజయ సంకల్ప సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ జనప్రియ అపార్ట్‌మెంట్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభకు వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ డివిజన్ల నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలు దేరి వెళ్లారు. ఈ విజయ సంకల్ప సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి, పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్న ఈ సభలో నేతలు చేసిన దిశా నిర్దేశంతో కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని, మరింత పట్టుదలతో పార్టీని గెలిపించుకోడానికి తామంతా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీడియో ద్వారా ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని సభకు హాజరైన వారు ఎంతో ఆసక్తిగా తిలకించారని వారు తెలిపారు. ఈ విజయ సంకల్ప సభకు బయలుదేరి వెళ్లిన వారిలో పార్టీ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, నాయకులు



నందికాశి విజయ్‌కుమార్, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, కొండపల్లి చంద్రమోహన్, లక్ష్మారెడ్డి, రాజేంద్రగుప్తా, కృష్ణవేణి, సరోజ, కిషోర్, ప్రణీత్ తదితరులున్నారు.

## లేదు, మీరు దీన్ని చేయలేరు అని ఎవరైనా మీకు చెబితే , అవును, చేసి చూపిస్తాను, మీకు వీలైతే ఆపండి

### : 31 ఏళ్ల సెరిబ్రల్ పాల్సీ వ్యక్తి సుమిత్ అగర్వాల్ సామర్థ్యం ఉన్న హైదరాబాదీలకు చెప్పారు



హైదరాబాద్, నవంబర్ 26, 2023.....30 పాఠశాలలచే తిరస్కరించబడిన సుమిత్ అగర్వాల్ సెరిబ్రల్ పాల్సీతో ఎలా జీవించాలో, వ్యాపారంలో విజయం సాధించి సంపదను సృాఎష్టించడం ఎలాగో ప్రపంచానికి బోధిస్తున్నారు.మస్తిష్క పక్షవాతంతో జన్మించిన ఆయనకు, ఒక జ్యోతిష్యుడు సుమిత్ 33 ఏళ్లకు మించి జీవించడని అతని తల్లిదండ్రులకు చెప్పాడు. ఫార్చ్యూన్ అకాడమీ సోమాజిగూడ పార్క్లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన లెగసీ బిల్డింగ్ లైవ్ ప్రోగ్రామ్కు హాజరైన హాల్లో ఇప్పుడు నాకు 31 ఏళ్లు, కానీ జ్యోతిష్యుడు మాత్రం బతికే లేదు, నేను మాత్రం మీముందు ఉన్నాను అని అన్నారు. ఫార్చ్యూన్ అకాడమీ ఆహ్వానం మేరకు సుమిత్ నగరంలో ఉన్నారు. ఆర్థికంగా ఎలా రాణించాలో తెలుసుకోవడానికి హాజరైన వారితో ఆయన మాట్లాడారునీవు భిన్నంగా నడుస్తావు, భిన్నంగా మాట్లాడతావు, మరియు భిన్నంగా కనిపిస్తావు అని ప్రజలు నాకు చెప్పారు. మరియు ఎవరూ నాకు స్నేహితులుగా ఉండాలనుకోలేదు. కాబట్టి, నాకు స్నేహితులు లేరు. నీవు ఇక్కడ ఉండడానికి పనికి రావు అని చేప్పే వారు . ఇప్పుడు నేను బ్రతకడమే కాదు, చేసి, దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాను, సొంతంగా వ్యాపారం ప్రారంభించాను మరియు ఇప్పుడు ఇతరులకు ఉద్యోగాలు ఇస్తున్నాను అన్నారు నాకు రెండు మిలియన్ల లింక్డ్ ఇన్ లో అనుచరులు ఉన్నారు. 500 మంది వికలాంగులకు ఉద్యోగాలు వచ్చేలా సాయం చేశాను. అనేక ఫార్చ్యూన్ 500 కంపెనీల వైవిధ్యం మరియు సమ్మిళిత ప్రణాళికలలో భాగంగా నేను వాటి బోర్డులో ఉన్నాను, అతను సభికుల చప్పట్లు మధ్య ప్రకటించాడు.నాకు నాలుగు శస్త్రచికిత్సలు జరిగాయి మరియు నా కదలికలో 70% పరిమితం చేయబడింది. కాబట్టి కదలిక తగ్గడం, కండరాల నొప్పులు మరియు నెమ్మదిగా మాట్లాడటం వంటివి నేను ఇప్పటికీ ఇక్కడ ఎదుర్కొంటున్న కొన్ని అనివార్యమైన అడ్డంకులు. ఎవరైనా వద్దు అని చెబితే, మీరు దీన్ని చేయలేరు అని చెబితే , నేను వారికి అవును, నేను చేయగలను. నేను కూడా ప్రత్యుత్తరం ఇచ్చి, వీలైతే నన్ను ఆపడానికి ప్రయత్నించమని చెప్పాను అన్నారు సరైన పేరెంటింగ్ నా జీవితాన్ని కాపాడింది, అన్నారాయన.డెంటిస్టానే కాకుండా 9 విజయవంతమైన వ్యాపారాలను నిర్వహిస్తున్న డాక్టర్ మణి పవిత్ర తన ప్రారంభ వ్యాఖ్యలు చేస్తూ, ఆర్థికంగా విజయవంతమైన వ్యక్తుల సైన్యాన్ని సృాఎష్టించడమే ఫార్చ్యూన్ అకాడమీ లక్ష్యం అన్నారు. ఆమె హాజరైన వారికి తన ఆర్థిక వివేకాన్ని ఇచ్చింది. అసౌకర్యంలో సౌకర్యాన్ని పొందాలని ఆమె తన ప్రేక్షకులకు చెప్పింది.ఆమె భర్త ప్రదీప్ యార్లగడ్డ, పెట్టుబడిదారుడు, శిక్షకుడు మరియు ఫార్చ్యూన్ అకాడమీ సహ వ్యవస్థాపకుడు ఫార్చ్యూన్కు 5 దశల గురించి తెలిపారు. ఆర్థిక శ్రేయస్సును ఎలా మెరుగుపరుచుకోవాలో ఆయన మాట్లాడారు. మనలో చాలామంది ఉద్యోగాలలో మంచివారు అయినప్పటికీ డబ్బు నిర్వహణలో అంతంత మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తమ ఆర్థిక విజయ విశేషాలను పంచుకున్నారు. చాలా మంది వారి అద్భుతమైన పరివర్తన మరియు విజయాలకు అవార్డులతో గుర్తింపు పొందారుమీడియా కాంటాక్ట్స్: సోలస్ మీడియా, డి. రాంచంద్రం, 9848942020

## మూసీ నది మురికి పోవాలంటే... ఎల్బీనగర్ లో రౌడీయిజం తగ్గాలంటే కాంగ్రెస్‌ను గెలిపించండి

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు గ్యారంటీ
- ఎల్బీనగర్ నుంచి గెలిపించండి
- మీకు సేవ చేసే అవకాశం ఇవ్వండి.
- క్యాబినెట్ మంత్రిగా అత్యధిక నిధులు తీసుకొస్తా
- ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ





దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : మూసీ నది మురికి తగ్గాలంటే, రౌడీయిజం పోవాలంటే, అవినీతి అంతం కావాలంటే, కాంగ్రెస్ పార్టీ సీరియల్ నెం.3 హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ కోరారు. బిజెపికి ఓటు వేస్తే సుధీర్ రెడ్డికి వేసినట్టే అన్నారు. నేను నీతిగా నిజాయితీగా ప్రజాబలంతో ఈ ఎన్నికలు గెలవబోతున్న అన్నారు. ఎల్బీనగర్ నుండి క్యాబినెట్ నాగోల్ డివిజన్లో పలు అపార్ట్మెంట్లలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సర్వేనెంబర్ 58, ఫతుల్లగూడా, ఆక్వా పోలీస్, తదితర అపార్ట్మెంట్లలో ప్రజలతో సమావేశాలలో మాట్లాడుతూ కబ్జా కోరల్లో చిక్కుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు సుధీర్ రెడ్డిని ఓడించకపోతే విషపు కాటుకు బలైపోతారు. మా పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు నాకు మద్దతుగా సభలకు హాజరవడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుంది. ముఖ్య మంత్రి ఎవరైనా సరే నియోజకవర్గానికి కావాల్సినన్ని నిధులను తీసుకొచ్చి పని చేయించే బాధ్యత నాది అన్నారు. ఆరు గ్యారంటీ స్కీముల అమలులో నా సంతకం ఉంటుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు, ఆర్థిక వ్యవస్థ పురోగమనం, ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత మరియు కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మధు యాష్కి సతీమణి ఇంటింటా ప్రచారంఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ సతీమణి సుచి యాష్కీ కొత్తపేట మారుతి నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీములను వివరిస్తూ, గడపగడపకు ప్రచారం నిర్వహించారు. విశ్రాంతి లేకుండా తిరుగుతూ మహిళలకు ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ సీరియల్ నెంబర్ మూడుపై హస్తం గుర్తుకు ఓటేయాలని ఆమె కోరారు..

## ప్రజల ఆదరణతో సామ రంగారెడ్డి గెలుపు ఖాయం : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజల ఆదరణ, ఆశీర్వాదంతో నియోజకవర్గం ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు ఖాయమని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని కాలనీలలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ -1 , విజయపురి కాలనీ ఫేస్ -2 కాలనీలలో ఇంటింటికి తిరిగి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎల్బీనగర్‌లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయుల మోర్చా కన్వీనర్ భూపాల్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు శరత్‌కుమార్, మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌శర్మ, రవిశంకర్, కామేష్, వెంకట్‌రెడ్డి, నారాయణ, రాజు, శ్రీనివాస్, గౌరీశంకర్, ప్రేమ్‌కుమార్, విజయ్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ గ్యారంటీలకు ప్రభుత్వ ప్రజల నుండి భారీ మద్దతు

### సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ



సనత్ నగర్, మేజర్ న్యూస్; సనత్ నగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గెలువు ఖాయమని సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోటా నీలిమ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ప్రజల నుండి మంచి మద్దతు లభిస్తుందని ప్రకటించారు. ఆదివారం ప్రచారంలో భాగంగా. ఉదయం పార్కులో, అనంతరం.. పద్మారావు నగర్ లో బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పద్మారావు నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ గారు మాట్లాడుతూ.. అవినీతిపరమైన ప్రభుత్వంలో ఓడించాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు కనీస సౌకర్యాల కల్పనలో, ప్రభుత్వ పథకాలలో వివక్ష కొనసాగుతుందని ఆరోపించారు.

## కంటోన్మెంట్లో ఆర్యవైశ్యులు ఆత్మీయ సమావేశం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని క్లాసిక్ గార్డెన్స్ లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమ్మేళనంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో మంత్రి తలసాని, లాస్యనందిత పాల్గొన్నారు. అనంతరం మంత్రి తలసాని మాట్లాడుతూ... కంటోన్మెంట్ లో గులాబీజెండాను రెపరెపలాడించాలని కోరారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చొరవతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. పనులు చేసే గులాబీ పార్టీకే ఓటేయాలని కోరారు. లాస్యనందితనే గెలిపించుకోవాలన్నారు. అనంతరం వైశ్యప్రతినిధులు బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గులాబీజెండాతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృాఎద్ధి సాధ్యమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారం రాష్ట్రంలో బీజేపీ ప్రచారంలో భాగంగా యోగి హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ తదితరులు యోగి ఆదిత్యానాథ్కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు అవినీతి పార్టీలేని విమర్శించారు. దేశాన్ని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్ళేందుకు మోడీకి ఓటు వేయాలనీ, బీజేపీ మేనిఫెస్టో కు మోదీ గ్యారెంటీ అని పేర్కొన్నారు. బీజేపీ బీసీ ముఖ్యమంత్రి ప్రకటన, ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసిన నేపథ్యంలో రాష్ట్రంలో బీజేపీకి సైలెంట్ ఓటింగ్ జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందన్నారు. తెలంగాణలో అనూహ్యంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని యోగి ఆశాభావం వ్యక్తం చేశారు.

# జన నీరాజనాల మధ్య డా. వసంత రాయల ఎన్నికల ప్రచారం

● డా. బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే ల స్ఫూర్తితో బడుగుల సంక్షేమం కోసం ముందుకు సాగుతా

● కుట్టు మిషన్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి ● ఎల్బీనగర్ స్వతంత్ర అభ్యర్థి డా. వీరబోగ వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని పలు కాలనీలలోని ప్రజల జన నీరాజనాల మధ్య స్వతంత్ర అభ్యర్థి సమాజిక కార్యకర్త, డా. వీర బోగ వసంతరాయలు ఎన్నికల ప్రచారం సాగుతుంది. కాలనీలలో ప్రజలు వసంతకు ఘన స్వాగతం పలికి బడుగుల ప్రతినిధిగా వసంత రాయలుకు మద్దతు పలుకుతామని కుట్టు మిషన్ గుర్తుపై ఓటేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన నియోజకవర్గలలోని పలు కాలనీలలో గడప గడపకు వసత రాయలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగులకు ఇచ్చిన ఆయుధమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బడుగుల సంక్షేమం కోరే వారికి తమ ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. మహాత్మా జ్యోతి బా పూలే అశయ సాధన లో భాగంగా బహుజనుల సంక్షేమం కోసం వారి అబివృద్ధి కోసం తాను ముందుకు సాగుతానని తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక సేవకుడిగా పేద విద్యార్థులకు గతంలో అనేక రాకలుగా సహాయ సహకారాలు అందజేశానని. మానవతా వాదిగా గత కోవిడ్ సమయంలో కాలనీల వాసులకు ఉచిత వైద్య సేవలు అందించి వారికి కావాల్సిన కరోనా కిట్స్ ఉచితంగా అందజేశానని గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే తనను ఆశీర్వదించాలని కుట్టుమిషన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు నియోజకవర్గం ప్రజలను కోరారు.

# పనిచేసే వారికి పట్టం కట్టాలి

## మియాపూర్ లో ఇంటింటి ప్రచారం చేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్





మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృఎద్ధిని చూసి మరోసారి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. నియోజకవర్గంలో ప్రజలు సుఖవంతమైన ప్రయాణాన్ని చేసేందుకు బస్తీలో, కాలనీలో మెరుగైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అన్ని విధాల అభివృఎద్ధి చేయడం జరిగిందని, ప్రజల సంక్షేమానికి నిరతంరం కృఎషి చేస్తు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు గాంధీ అని అన్నారు.భారీ మెజార్టీతో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కేసీఆర్కు కానుకగా అందిస్తామని అన్నారు.

# కాంగ్రెస్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం : హన్మంత్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ ; కాంగ్రెస్కు వస్తున్న ప్రజాదరణను ఓర్వలేక బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు విప్రచారానికి ఒడిగట్టాయని, నియంతృఎత్వ, నిరంకుశ పాలన సాగించిన కేసీఆర్ సర్కార్ను సాగనంపే సమయం ఆసన్నమైందని, కాంగ్రెస్తోనే బంగారు తెలంగాణ సాధ్యం అని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట ప్రగతినగర్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి రోడ్ షో ను ప్రారంభించారు. కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన రోడ్ షో ప్రగతి నగర్, ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, మధురా నగర్, ప్రశాంతి హిల్స్, సైదప్ప బస్తీ మీదుగా ఆర్జీకే , రాజధాని స్కూల్, బండారి లేఔట్, రెడ్డి అవెన్యూ, వుష్పక్ రోడ్డు, ఈశ్వర్ విల్లాస్, భవ్యాస్, నిజాంపేట కమాన్, సెట్విన్ కాలనీ, ఈ ఫేస్ 3, ఫేస్ 2, బాలాజీ హిల్స్, కేటీఆర్ కాలనీ, బాలాజీ నగర్, తిరుమల నగర్, శ్రీనివాస్ కాలనీ, వినాయక నగర్, ఈ ఫేస్ 1, బాలాజీ కాలనీ,



వెంకట్రాయ నగర్, సిరి ఎంక్లేవ్, నారాయణరెడ్డి కాలనీ, చైతన్య కాలేజీ గుండా టెంపుల్ బస్ స్టాప్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

## - బీఆర్ ఎస్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ ఎస్ పార్టీ ఎల్బీనగర్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించుకుందామని ఆ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం ఉదయం హయత్ నగర్ డివిజన్లోని శుభోదయ కాలనీలో బీఆర్ ఎస్కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారి వెంట బీఆర్ ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు ఉన్నారు.

# వ్యూహాత్మక పెట్టుబడులు మరియు వ్యాపార సమ్మేళనాలను కోరుకునే 100 మంది డైనమిక్ వ్యవస్థాపకులతో సంఘాన్ని నిర్మిస్తోన్న లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ () అనేది ఒక సభ్యులతో -మాత్రమే కూడిన కమ్యూనిటీ, ఇది వ్యాపార నాయకులు, వ్యవస్థాపకులు మరియు ఏంజెల్ ఇన్వెస్టర్లను పరస్పరం వృఎద్ధి చేయడానికి వారి సామూహిక వనరులను ఉపయోగించడం ద్వారా ఏకం చేస్తుంది. లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ 2022లో డైనమిక్ ఎంటర్ప్రెన్యూర్ మోహిన్ష్ యెర్రాచే ప్రారంభించబడింది. లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ మోహిన్ష్ యెర్రా ఈ విజయాన్ని గురించి మాట్లాడుతూ, లో మేము వ్యాపార సంఘానికి ఆర్థిక సేవలను అందించే విధానాన్ని పునర్నిర్వచించటానికి మరియు నెట్వర్కింగ్ ఆపరేటింగ్ విధానాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాము. అనేది సభ్యులతో-మాత్రమే కూడిన సంఘం, ఆర్థిక మరియు సాంకేతిక వనరులను అన్లాప్ చేయడం ద్వారా పరస్పర వృఎద్ధికి వాటిని ఉపయోగించుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా వ్యాపార యజమానులు, వ్యవస్థాపకులు మరియు ఏంజెల్ పెట్టుబడిదారుల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా కొత్త శకానికి నాంది పలకాలని లక్ష్యంగా పెట్టుకుంది. అనేది స్వీయ-వ్యాపారాన్ని పెంచుకోవడానికి లేదా స్టార్టప్లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడే పరిశ్రమల నాయకులు, వ్యవస్థాపకుల సంఘం. ఇది డైనమిక్ ఎకోసిస్టమ్ మరియు ఇంటర్కనెక్ట్ బిజినెస్ నెట్వర్క్, ఇది పరిశ్రమ నాయకులను పరస్పరం వురోగమింపజేస్తుందని అన్నారు.

# చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ ; చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలంతా కాంగ్రెస్తో కలిసి రావాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 130 డివిజన్ సూరారం పరిధిలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి రాజీవ్ గృఎహకల్ప వద్ద శ్రీ విగ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని పెద్ద ఎత్తున పాదయాత్రగా రోడ్ షోను ప్రారంభించారు. అనంతరం హోమ్ జెండా మీదుగా సాయిబాబా నగర్ నుండి హమీద్ బస్తీ, చివరగా అవురుపకాలనీ వద్ద రోడ్ షో ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి : మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

## 8 వ వార్డు వీరారెడ్డి కాలనీలో కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

చందానగర్,మేజర్ న్యూస్ : పటాన్చెరు నియోజకవ౯్గంలో చేపట్టిన అభివృఎద్ధి పనులే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తా యని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు వీరారెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులతో కౌన్సిలర్ సింగీతం నవనీత జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గూడెం మహిపాల్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావులకు కానుకగా ఇద్దామని ఆయన పిలువునిచ్చారు..గత పది సంవత్సరాలలో అమీన్పూర్ మున్సిపాలిటీ లో అనేక అభివృద్ధి కార్య



క్రమాలను చేపట్టారని అన్నారు.ఈ సంద౯్భంగా కాలనీ ప్రజలు మహిపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చౌటకూరి లత, కొల్లూరి చంద్రకళ, గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి,వేణు గోపాల్,మాణిక్య రెడ్డి, కొండకళ్ శ్రీనివాస్, రామ్



రెడ్డి, కాలనీవాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా..మరోసారి ఆశీర్వదించండి

● 50 ఏండ్లలో కాంగ్రెస్ సాధించలేని అభివృఎద్ధి బీఆర్ ఎస్ తొమ్మిదిన్నర ఏండ్లలోనే సాధించింది ● కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలే.. ● సొంత పార్టీ నాయకుల టిక్కెట్లు అమ్ముకున్న ఘనత ఆ పార్టీది ● కాంగ్రెస్‌ను గుడ్డిగా నమ్మడానికి ఇక్కడున్నది తెలంగాణ బిడ్డలు ● ప్రత్యేక రాష్ట్రం కోసం దాదాపు 2000 మంది బలిదానాలు చేసుకోవడం వల్లనే తెలంగాణ ఏర్పడింది ● దేశ ప్రజల విశ్వాసం పోగొట్టుకున్న కాంగ్రెస్ ఏ ముఖంతో ఓట్లు అడుగుతుంది ● వరదలు వచ్చినప్పుడు, కరోనా సమయంలో రాని కొత్త నాయకులు ఓట్ల కోసం వరసలతో వస్తున్నారు, వారి పట్ల జాగ్రత్త ● మైనార్టీలకు పూర్తి రక్షణ. ● హామీలు నెరవేర్చా, అభివృఎద్ధిని చూసి ఓటు వేయండి ● బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెప్పకోవడానికి ఏమీ లేవు ● గుంపులుగా వచ్చే ఇతర పార్టీల నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలి ● అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగలి అంటే బీఆర్ ఎస్కు ఓటు వేయండి ● ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: అభివృఎద్ధి చేశా, ఆశీర్వదించండని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం ఆయన హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హుడా సాయి నగర్ కాలనీ నుంచి భాగ్యాలత వరకు దాదావు 20 కాలనీలు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రాచం చేశారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు సుధీర్ రెడ్డి కి అడుగడుగునా మంగళహారతులు, డప్పులతో స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కరించామని, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. కొత్తగా వచ్చే నాయకుల మాయమాటలు నమ్మకుండా ప్రజాసేవలో పాలు పంచుకునే వారికే ఓటేయాలని హితవు పలికారు. మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృఎద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకొనివెళ్తా అని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృఎద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఏదేమైనా నియోజకవర్గ పరిధిలోని ప్రతి గల్లీగల్లీ తనకు తెలుసని, అభివృఎద్ధి పనులు ఎలా చేయాలో ముందే పక్క ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు వివరించారు. నియోజకవర్గం మీద పట్టు లేని నాయకుల మాటలు నమ్మవద్దని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలు జంకుతున్నాయన్నారు. 24 గంటల కరెంటు ఇచ్చే బీఆర్ ఎస్ కావాలా లేక 3 గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా? కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే ప్రజలకు కరెంటు కష్టాలు వస్తాయన్నారు. నియోజకవర్గం మీద అవగాహన లేని కొత్త నాయకులు వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిజామాబాద్ నుంచి తరిమికొడితే ఇక్కడ వచ్చి పడ్డాడు. నిజామాబాద్ లో చెల్లని రూపాయి హైదరాబాదులో చెల్లుతుందా అని తెలిపారు. ఓటుకునోటు దొంగ రేవంత్ రెడ్డి టిక్కెట్లు అమ్ముకుంటూ రేటెంత రెడ్డి గా మారాడని ధ్వజమెత్తారు. ఇప్పుడు టిక్కెట్లు అమ్ముకునే వ్యక్తి రేపు రాష్ట్రాన్ని అమ్మడని నమ్మకం ఏమిటి అని అన్నారు. వారి సొంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గొనే ప్రకాశ్



రావు వారి పార్టీ నాయకులు అయిన మధుయాష్కీ మీద గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. బలమైన క్యాడర్ లేకపోయినా అత్యాశతో పోటీ చేస్తున్నాడు అని తెలిపారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా పెట్టడం వల్ల వారి యొక్క బంధువులే వారి మీద దాడి చేయడం నిజం కాదా అని తెలిపారు. ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరని, మరి ప్రజల ఓట్లు ఎట్లా వేస్తారని అన్నారు. ఐదేండ్లుగా తాను చేసిన అభివృఎద్ధి పనులు నన్ను గెలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృఎద్ధికి మీ యొక్క సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, శ్రావణ్, మహిళా అధ్యక్షురాలు అంజలి గౌడ్, గుజ్జ జగన్మోహన్, శ్రీకాంత్, జైపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సుధీర్, సరళ, యాదమ్మ, ఉమ, జ్యోతి రెడ్డి, అంజిరెడ్డి, మల్లారెడ్డి, జలందర్, సుదర్శన్ రెడ్డి, డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి వనభోజనాలకు విశేష స్పందన

● హైటెక్ సిటీ పద్మశాలి సంఘం నిర్వహించిన వనభోజన కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు
● మహిళలకు చిన్నారులకు క్రీడా పోటీలు ● చైతన్య స్ఫూర్తి నింపిన పద్మశాలి వనభోజనాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: బొటానికల్ గార్డెన్లో హైటెక్ సిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 సంవత్సరంలో కమిటీని వ్యవస్థాపించటం జరిగింది. అప్పటినుండి ఇప్పటి వరకు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మన్ననలను పొందుతుంది. సమాజంలో అగ్రవర్ణ రాజకీయ నాయకులు పద్మశాలీయులకు సరైన గుర్తింపు ఇవ్వటం లేదని వాపోయారు. చేనేత కళాకారులకు తగిన ప్రాధాన్యత లేక చితికన పడిందని, నమ్ముకున్న వృఎత్తిని వదిలి, జీవనోపాధికై ఇతర్రత రంగాలను ఎంచుకుంటున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వట్లేదని గంజి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వనభోజన కార్యక్రమం పచ్చని ప్రదేశం, హల్లధాకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులు, మహిళలు, పిల్లా పాపలతో ఒక చోట చేరిన మిమ్మల్ని చూస్తే కనులపండుగ వాతావరణం తలపించింది...నా మనస్సు వులకరించింది. హైటెక్ సిటీ పద్మశాలి సంఘం సామాజిక బాధ్యతతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది, వారికి చేదోడు వాదోడుగా ఉంటాను. పద్మశాలి, చేనేత కుటుంబాల కష్టాలు, ఇబ్బందులు నాకు బాగా తెలుసు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలచే అనేక సంక్షేమ వనరులను కల్పించాలి. రైతు తోపాటు, నేతన్నలను వృఎత్తి పరంగా ఆదుకోవాలని అన్నారు. మహిళలకు సాధికారత, యువకులకు ఉద్యోగ భద్రత, కల్పించాలన్నారు. ఫ్యాషన్ దృఎష్టి పెట్టాలన్నారు. రాజకీయంగా ప్రజల కోసం నిలబడి, సేవలందించటమే కాకుండా, ప్రశాంత వాతావరణం, అభివృఎద్ధి చేసే వారికి మద్దతు ఇవ్వండని పద్మశాలియులను అభ్యర్థించరు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన తీరును మరొక్కసారి జ్ఞాపకం చేశారు. తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర యువజన మాజీ అధ్యక్షులు ఏలే వెంకట్ నారాయణ మాట్లాడుతూ కార్తీక మాస వనభోజనాల ప్రత్యేకతను విషధీకరించారు, నేతన్నలకు కావాల్సిన సంక్షేమాలపై చర్చించారు. కార్యక్రమంలో దాండియా న్యాఎత్యాన్ని ఆడించటానికి రాజేష్ మాస్టర్ వచ్చారు. మహిళలు పిల్లలు చాలా సంతోషంగా ఆడుతూ గడిపారు. ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ లో పాల్గొన్న వారికి 5000/- పట్టు చీరను బహుమతి గా ఇచ్చారు. ఇట్టి గిఫ్ట్ వయ్యారి వీవ్స్ షాపింగ్ ఓనర్ తిరుమల రఘురామ్ అందించారు. ఆటలు ఆడిన వారికి, విజేతలుగా నిల్చిన వారికి కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. రుచికరమైన విందులో సామూహికంగా కులబంధువులందరు పాల్గొన్నారు. ఈ వన భోజనాల కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ సిల్వర్ మహేష్ , గౌరవ అధ్యక్షులు మేరువ సత్యనారాయణ, ముఖ్య సలహాదారు.పండాల నర్సింలు, కోశాధికారి గంజి వర్రపసాద్, ఉపాధ్యక్షులు. డాక్టర్ గడ్డం వెంటేశం, కుకుడాల ఆంజనేయులు, న్యాయ సలహాదారులు అనిల్ వైద్య, కార్యదర్శి గద్దె శ్రీనివాస్,సలహాదారు. చింతకింది విట్టల్, మీడియా ఇంచార్జి చెన్న రాము, గడ్డం సురేష్, కార్యదర్శి. ఆదెవు మల్లేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ వులిజాల శివ, కార్యదర్శి మునీందర్, మహిళా విభాగం కార్యదర్శి గద్దె జ్యోతి, సిల్వేరి శోభ, దీప్తి ప్రియ, శ్రీదేవి, అనురాధ, రమ్య, పాల్గొన్నారు.

## ఘనంగా సింగిడి 5వ వార్షికోత్సవం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : సింగిడిసాంస్కృతిక సంస్థ,తెలంగాణ భాషాని సంప్రదాయ నృత్యవేడుకలకు చిరునామా అన్నారు. స్నేహాంజలి విశాఖపట్నం, నృత్యగురువు ఇందిరాపరాశరం శిషు నృత్యం అలరించాయి. సుచిరిండియా డా.కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సాహిత్యఅకాడమీ కార్యదర్శి బాలాచారి, అనుముల శ్రీకర్,కిశోర్ యాదవ్ ఇటలీ,లక్ష్మణ్‌రెడ్డి దక్షిణ ఆఫ్రికా, మధుకర్, ఆచార్య త్రిమూర్తుల గౌరీశంకర్(తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్) అతిథులుగా పాల్గొన్నారు .సింగిడి వ్యవస్థాపకుడు విశ్వకర్మ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. .పి.సంజయ్ హాంగ్‌కాంగ్-ఆంధ్రనాట్యం, యవనినాయుడు దక్షిణ ఆఫ్రికా-గీతాలు అలరించాయి. సమ్మోహనపరిచాయి. అస్సాం-కాకోలి మహంత, అస్సాం జానపద నృత్యాలు ప్రతిభావంతంగా సాగాయి.

## బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించిన సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావు గౌడ్ తరుపున కార్పొరేటర్ సామల హేమ శ్రీనివాస్ నగర్‌లో ప్రాంతంలో వెస్లీ చర్చి, మేథరిస్ చర్చ్ లో ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ సామల హేమ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని పద్మారావు హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అని తెలిపారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే రాజు, కట్కు సత్తి, సాయి యాదవ్, భువన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాధన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: సాధన ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాల 6వ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. పనాష్ - రిథమ్ ఆఫ్ సెన్సెస్ పేరుతో నిర్వహించిన ఈ వేడుకలకు విశ్రాంత ఐపిఎస్ అధికారి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంచి పాఠశాలలు మంచి విద్యార్థులను దేశానికి అందిస్తాయి.అలాంటి విద్యార్థులు, ఎదిగి, దేశానికి సేవ చేయాలని తెలిపారు. పిన్నవయసులోని విద్యారంగానికి సేవ చేస్తున్నందుకు సాధన సురపనేని గారిని అభినందించారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, మరియు క్రీడా రంగంలో విజయాలను సాధించిన విద్యార్థులను, అభినందించి, ప్రశంస పత్రాలను అందించారు.వేగంగా మారుతున్న ఈ సమాజానికి దోహదపడేలా చేయడం మా పాఠశాల యొక్క ప్రత్యేకతని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాధన సురపనేని గారు విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రమీల దుగ్గినేని వార్షిక నివేదికను,విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు.ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు అకాడమిక్ కఠినత విద్యార్థుల సమగ్ర అభివృఎద్ధి మధ్య సమతుల్యతను సాధించడమే సాధన పాఠశాల యొక్క ముఖ్య ఉద్దేశమని తల్లిదండ్రులకు తెలియజేశారు.

# కాపు నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్‌కు మద్దతు

● తాను ఇలాంటి అక్రమాలు చేయలేను ● ప్రజాసేవ కోసమే రాజకీయాలకు వచ్చా ● ఆశీర్వదించండి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్





కె పి హెచ్ కాలనీ, మేజర్ న్యూస్; కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ కావు సంఘం నాయకులు బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కు మద్దతు తెలిపారు. కావు సంఘం యువ నాయకులు శేష నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి కూకట్ పల్లి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఆగడాలు మరింత పెరిగిపోయాయని అన్నారు. తాను స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించానని ఆతరహాలోనే రాజకీయాల్లో కూడా సేవా చేయాలన్న సదుద్దేశంతో కూకట్ పల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తన గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పీ వి సత్యనారాయణ, గంధం యేసు రాజు, వినోద్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకి భరోసా కాంగ్రెస్‌తోనే సాధ్యం -జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యువత కి భరోసా కాంగ్రెస్ తోనే సాధ్యం అని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం షేక్ పేట లో నిర్వహించిన బహిరంగ సమావేశం లో అజ్జు భాయ్ మాట్లాడారు. ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి బిఆర్ఎస్ వాళ్ళు వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలని , కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసిండ్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసినటువంటి 6 గ్యారెంటీలను కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.

## మాగంటి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన ఎంఎస్ఆర్ టవర్స్‌లో అపార్ట్ మెంట్ సభ్యులు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ యూసుఫ్గూడ డివిజన్ లోని ఎంఎస్ఆర్ టవర్స్ లో అపార్ట్ మెంట్ వాసులు తో గ్రూప్ మీటింగ్ లో పాల్గొన్నారు. అపార్ట్ మెంట్ వాసులు కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులూ ఎదురుకోలేదని ఎలాంటి లా అండ్ ఆర్డర్ పవర్, నీటి , సమస్యలు కు తావు లేకుండా కెసిఆర్ చేసారని అందరికి తెలియజేసారు. ఇప్పుడు జరిగే ఎలక్షన్స్ లో కేసీఆర్ కి మాగంటి గోపీనాథ్ కి ఓటు వేసి తప్పకుండ హ్యాట్రిక్ విజయం అందిస్తాం అని అపార్ట్ మెంట్ వాసులు అందరు ధీమా వ్యక్తం చేసారు . అపార్ట్ మెంట్ లోని కొంతమంది మాగంటి గోపీనాథ్ సమక్షం లో పార్టీ లో చేరారు. మాగంటి గోపీనాథ్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మాగంటి గోపీనాథ్ ఎంతో మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు కు ముగ్ధులై పార్టీ లో చేరుతున్నారని, దేశం లో ఎక్కడ లేని విధంగ హైదరాబాద్ ను సీఎం కేసీఆర్ అభివృఎద్ధి చేసారని వివరించారు. ఈ కార్యకరమం లో యూసుఫ్గూడ కార్పొరేటర్ రాజ్కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముధిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, టవర్



అసోసియేషన్ అధ్యక్షులు పి వి మురళీ మోహన్, సభ్యులు ఆర్ రమేష్ కుమార్,బాబా,శ్రీనివాసరావు,శివాజీ,సురేష్ డివిజన్ నాయకులు చిన్న యాదవ్, నాగరాజు, బాబి తధితరులు పాల్గొనారు .

## జనసేన అభ్యర్థిని గెలిపించాలి : బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్



కె పి హెచ్ బీ కాలనీ మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మిత్రపక్షాల అభ్యర్థి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ గెలిపించాలని బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు షేక్ షాజహాన్ అన్నారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ గోపాల్ రావు నగర్ సొసైటీ వసంత నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ షాజహాన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మద్దతునిచ్చిన మిత్రపక్షాల అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రజాసేవ నిర్వహించేందుకు గత 25 సంవత్సరాలుగా లైన్స్ క్లబ్ లో సేవలందిస్తున్న ప్రేమ్ కుమార్ రాజకీయాల్లోకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం అభినందనీయమన్నారు. ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మంచికి మారుపేరు మంచినీ ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరే అజాతశత్రువు అని కొనియాడారు. ప్రేమ్ కుమార్ గెలుపొందితే కూకట్ పల్లి నియోజకవర్గం అభివృఎద్ధి కృఎషి చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ప్రేమ్ కుమార్ గెలువుతో కూకట్ పల్లి నియోజకవర్గం లో రాజకీయ మార్పులు చోటు చేసుకుంటాయనీ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న బీఎస్పీ

● ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో జోరుగా ప్రచారం ● బీఎస్పీ అభ్యర్థి గువ్వల సాయిరామకృష్ణ ముదిరాజ్కు మద్దతుగా కదిలివస్తున్న జనం ● గెలుపే లక్ష్యంగా సాగుతున్న ర్యాలీలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: బడుగుల, బలహీన వర్గాల పార్టీ బీఎస్పీ ప్రచారంలో దూసుకుపోతున్నది. ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థి గువ్వల సాయిరామకృఎష్ణ ముదిరాజ్ను గెలిపించేందుకు ప్రజలు ప్రభంజనంలా కదిలి వస్తున్నారు. ముఖ్యంగా హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్లలో ప్రచారం జోరుగా సాగుతున్నది. బహుజన బిడ్డ, తెలంగాణ ఉద్యమ కారుడు జెనిగె విష్ణువర్ధన్, కాటెపాక శివకుమార్, వెనుగంటి సంపత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతున్నది. గెలుపే లక్ష్యంగా ర్యాలీలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉండే పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను కోరుతున్నారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి గువ్వల సాయిరామకృఎష్ణ ముదిరాజ్ను గెలిపించాలని కోరుతున్నారు.

**ప్రచారంలో దూసుకుపోతున్న బీఎస్పీ..** బీఎస్పీ అభ్యర్థి గువ్వల సాయిరామకృఎష్ణ ముదిరాజ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పర్యటిస్తూ, ఓటర్లను తమ అమూల్యమైన ఓటు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. సాయి రామకృఎష్ణ ప్రచారానికి ప్రజల నుంచి అమోఘమైన స్పందన వస్తున్నది. బడుగులకు అండగా నిలిచే పార్టీ బీఎస్పీతోనే మేముంటామంటూ స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను చుట్టి వచ్చిన అభ్యర్థి సాయిరామకృఎష్ణ ముదిరాజ్, ఓటింగ్ తేదీకి మరో మూడు రోజుల ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. స్థానిక నాయకులను కలుపుకొని ప్రజల్లోకి వెళ్తున్నారు. గెలుపే లక్ష్యంగా చేసుకుని, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్కు మద్దతుగా ఆ పార్టీ యూత్ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఆదివారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత కాలనీతో పాటు పలు కాలనీల్లో డివిజన్ ప్రెసిడెంట్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు మనోజ్ కుమార్ చారి, రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు, కిషన్, రమేష్ రెడ్డి తదితరులు ప్రచారం చేశారు.



బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సమావేశానికి కార్యకర్తలతో హాజరైన బీజేపీ యూసుఫ్ గూడా నాయకులు లక్ష్మణ్ రెడ్డి. **మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్**

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



హయత్ నగర్ మేజర్ న్యూస్.: : సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర టూరిజం శాఖ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా . ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నూతన కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీధర సంపత్ గుప్త ఎన్నికయ్యారు. కొత్తపేట నాగోల్ రోడ్ లోని మిత్ర బంకీట్ హాల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా , బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారవు దయానంద్ గుప్తా, ఐ వి ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ అశోక అగర్వాల్, ఐ వి ఎఫ్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐ వి ఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..... ఎల్బీనగర్ వైశ్య సమాజం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ఎల్బీనగర్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానని, మరో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎల్బీనగర్ నియోజకవర్గం 100% అభివృద్ధి చేస్తానని నూతన కమిటీకి ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ .ఎమ్మెల్యే అభ్యర్థి .దేవి రెడ్డి సుధీర్ రెడ్డి . శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీలో ఎల్బీనగర్ ప్రధాన కార్యదర్శిగా .లింగ శ్రీనివాస్, కోశాధికారిగా. డోగిపర్తి రాఘవేంద్ర, ఉపాధ్యక్షుడు. బ్రహ్మదేవర .విద్యాసాగర్, కార్యదర్శిగా నాళ్ల విజయ్ కుమార్. కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పబ్బా చంద్రశేఖర్, కోడిపాక నారాయణ, కట్ట రవీందర్, ఉప్పల స్వప్న, చందా భాగ్యలక్ష్మి, కటకం శ్రీనివాస్, చింతల రజనీకాంత్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు సంక నరేష్ ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు

# 'ముఠాగోపాల్‌కు ఓయూ జేఏసీ మద్దతు'



ముషీరాబాద్‌మేజర్‌న్యూస్ : డా.ఏ .దత్తాత్రేయ,కిశోర్,బొమ్మకంటి సత్యపాల్,డప్పుసైలాన్ అనిల్‌ప్రజాపతి,బైరంకొండ ,మహ్మద్ ఇబ్రాన్-ఓయూ జేఏసీ నేతలు బీఆర్ఎస్‌కు మద్దతు పలికారు.గాంధీనగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌కు వారు సంఘీభావం పలికారు. ముషీరాబాద్‌లోజరిగినఅభివృద్ధిని వివరించారు.ఐటీఅభివృద్ధి ని,ఉపాధిపెరిగిన తీరును వారు వివరించారు.బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు-**ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సమస్యలను పట్టించుకునే కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు

## తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల జె.ఎ.సి ప్రతినిదుల వెల్లడి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాన ప్రభుత్వ పెన్షన్ దారుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ప్రణాళికలలో హామీ ఇవ్వండి అని ప్రతి రాజకీయ పార్టీని మా తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జెఏసి అభ్యర్థించిందని, కానీ ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే మా విజ్ఞప్తిని మన్నించిందని, కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు జె.ఎ.సి సభ్యులు, జెఏసి చైర్మన్ లక్ష్మయ్యతో వ్యక్తిగతంగా మాట్లాడి పెన్షనర్ల సమస్యలను కాంగ్రెస్ తమ మెనిఫెస్టోలో పొందుపరిచిందని చె ప్పారని అందుకోసం జె.ఎ.సి పక్షాన వారిక కృతజ్ఞతలు తెలుపుతు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జెఎఎసి కృషి చేయడం సముచితమని జెఏసి చైర్మన్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల కోర్ కమిటి సమావేశంలో నిర్ణయించినట్లు ప్రతినిధులు తెలిపారు. పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు మిగతా ప్రజా సమూహాలు తగు విజ్ఞతతో ఆలోచించి నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ అభ్యర్ధులకే ఓటు వేసి వారిని గెలిపించుటకు తీర్మాణించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జెఏసి చైర్మన్ లక్ష్మయ్య మాట్లాడుతూ 30 జరిగే ఎన్నికలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, యువత, విద్యార్ధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్లు, ప్రజా సమూహాల భవిష్యత్తుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ భవిష్యత్తు కూడా నిర్ణయించే ఎన్నికలు అని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో ఎంత నిరాశతో, నిరుత్సాహంతో గడిపారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పెన్షనర్ల జెఏసి కోరికలు గొంతెమ్మ కోరికలు కావని, చిన్నచిన్న సమస్యలేఅయినా కూడా చెప్పుకుందామంటే ప్రభుత్వంలో వినే నాధుడే కరువయ్యాడని వాపోయారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాధినేతను కలుద్దామంటే అవకాశమే ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పెన్షన్ దారుల పెన్షన్‌ను ప్రతి నెల మొదటి తారీఖునే ఇవ్వమని, అది కూడా నెరవేర్చలేని ప్రభుత్వ అసమర్ధత పెన్షనర్ల అశాంతికి, అసంత్రప్తికి కారణమయిందన్నారు. పెన్షనర్లువయస్సు పై బడిన తర్వాత అనారోగ్యం బారిన పడడం సర్వసాధారణమని, ఇందు కోసం గత పిఆర్‌సి సిఫారసు చేసిన విధంగానే మేము మా పెన్షన్‌లోంచి 1 శాతం బేసిక్ పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడానికి సిద్దమైనా, నగదు రహిత చికిత్స సౌకర్యం కల్పించండి అని ఎన్నిసార్లు వేడుకున్నా కూడా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, మెడికల్ బిల్లుల రీ యంబర్స్‌మెంట్ కోసం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ కొన్ని నెలల పాటు తిరగాల్సిన దుస్తితి పట్టిందన్నారు. ఇలాంటి బాధలతో పెన్షనన్లు తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చాలా నిర్లక్ష్యానికి గురయ్యారని ప్రభుత్వ పెద్దలైన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎన్నో సార్లు అభ్యర్ధించినా కూడా సమయం ఇవ్వలేదని లక్ష్మయ్య తెలిపారు. విసిగి వేసారని తాము నిరాశతో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మెనిఫెస్టోలో మా సమస్యలను పెట్టడంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించాలని జె.ఎ.సి ప్రతినిధులు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారని చైర్మన్ కె. లక్ష్మయ్య వెల్లడించారు.



జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్ కి మద్దతుగా జూబ్లీహిల్స్ లో నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమం లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ కార్యాలయం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేంద్ర రెడ్డి ని కలిసిన యూసుఫ్ గూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్, రంజిత్ రెడ్డి, లియాఖత్ అలీ ఖాన్, రామ్ లక్ష్మణ్ తదితరులు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తుర్కయంజల్, మేజర్ న్యూస్(నవంబర్ 26):ఇబ్రహింపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి సభ్యులు, కౌన్సిలర్ కాకుమాన్ సునీల్ పేర్కొన్నారు. అదివారం సునీల్ మాట్లాడుతూ రంగన్న రాకతో గ్రామాలలోని ప్రజలు మంగళహారతు లతో నీరజనాలు పడుతున్నారన్నారు, నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ను గుండెకు అత్తుకుంటున్నారని, ప్రచారంలో మహోన్నతమైన ప్రజా ధారణ లభించిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యా రెంటీలను ప్రజల్లోకి సవివరంగా తెలియజేస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నామని తెలిపారు. బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.మున్సిపాలిటీలోని కమ్మగూడలో బీఅర్ఎస్ కు డిపాజిట్ రాదని అయాన తెలిపారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి రంగనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# అత్యాధునిక కార్, బైక్ కేర్ సెంటర్ 'డిటైలింగ్ వోల్వ్స్' ప్రారంభం

## వివిధ సర్వీసులపై ప్రారంభ ఆఫర్లు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : అత్యాధునిక కార్, బైక్ కేర్ సెంటర్ 'డిటైలింగ్ వోల్వ్స్'ను ముత్తంగిలో ఫ్రాంఛైజీ డైరెక్టర్ మహ్మద్ రౌఫుద్దీన్ తల్లి మహమూదా బేగం ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిటైలింగ్ వోల్వ్స్ వ్యవస్థాపకుడు, సీఈవో క్లేటన్ తిమోతి మాట్లాడుతూ ముత్తంగి చుట్టుపక్కల ప్రాంతాల వాసులకు ఆటోమోటివ్ అనుభవాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఫ్రాంఛైజీ డైరెక్టర్ మహ్మద్ రౌఫుద్దీన్ మాట్లాడుతూ అధునాతన క్లీనింగ్ టెక్నాలజీ మా ప్రత్యేకత అన్నారు. తాజా క్లీనింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తూ.. వాహనానికి ఎటువంటి డ్యామేజ్ కాకుండా క్లీన్ చేయనున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల డిటర్జెంట్లు వాడనున్నామని తెలిపారు. నీటి సంరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. దీంతో నీటి వినియోగం తగ్గుతుందన్నారు. ఈ సెంటర్ కార్, బైక్ ఔత్సాహికుల విభిన్న అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. కస్టమర్ సంతృప్తి అనేది వోల్వ్స్ ఫిలాసఫీ అన్నారు. స్నేహపూర్వకంగా ఉండే సిబ్బంది కలరన్నారు.




# బీఆర్ఎస్‌పార్టీ గెలుపుకు కృషి చేయాలి

## కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఎన్‌టీ కాలనీలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు ఐదు ఎకరాలలో స్మశానవాటిక కేటాయించేందుకు హామీ ఇచ్చారని, ఈ మేరకు ముస్లిం సోదరులు గమనించాలన్నారు. కాలనీలో అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా వారాసిగూడా గంగపుత్ర సంఘం ప్రచారం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు కు మద్దతుగా బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ ఆదివారం రోజున గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అభ్యర్థి పద్మారావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కంది నారాయణ, సత్యనారాయణ, హరినాథ్, కూర పద్మ పాల్గొన్నారు.